## అధ్యాయము 1

# థెస్సలొనీకయలోని విశ్వాసులను బట్టికృతజ్ఞత చెల్లించడం

### శుభవచనములు (1:1)

**[1]తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసుక్రీస్తునందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. కృపయు సమాధానమును మీకు కలుగును గాక.**

**వచనము 1.** మొదటి శతాబ్దములో, ఇటువంటి పత్రికలు అన్నియు దరిదాపుగా అన్నిసార్లు రచయిత పేరుతో మొదలై ఆ పత్రిక ఎవరికైతే వ్రాయబడుతుందో వారి యొక్క వివరణను (ఉదాహరణకు 1 కొరింథీ. 1:1, 2; గలతీ. 1:1, 2; 1 పేతురు 1:1 చూడండి), వందనవచనములతో కలిగి ఉంటాయి. ఆ ప్రాచీన రకమును అనుసరించి, పౌలు మొదట తన పేరును ప్రస్తావించి తరువాత తన ఇద్దరు జతపనివారిని కూడా ఈ పత్రికలో ప్రస్తావిస్తున్నాడు.

దీని రచయిత అపొస్తలుడైన **పౌలు**, ఈయన యేసు ఆరోహణము తరువాత మార్పుచెంది (అపొ. 9; 1 కొరింథీ. 15:8) తరువాత అన్యజనులకు అపొస్తలుడుగా అయ్యాడు (అపొ. 9:15). థెస్సలొనీకయలో అపొస్తలునిగా ఆయన అధికారము సందేహింపబడలేదు గనుక, ఇతర పత్రికలలో చేసినట్లుగా ఆయన తన అపొస్తలత్వముకు గల అర్హతను ఇక్కడ మాట్లాడటం లేదు (1 కొరింథీ. 1:1; 9:1). వాస్తవానికి ఈ పత్రిక పౌలు యొక్క పనియే (2:18), కాని వందన వచనములలో ఆయన తనతో కూడా, లాంఛనప్రాయంగా తన జతపనివారిని కూడా ప్రస్తావించాడు.

రెండవ వ్యక్తిగా ప్రస్తావించబడిన **సిల్వాను** (ఒక రోమా పేరు), అనువాడు బహుశా పౌలుతో యెరూషలేము నుండి అంతియొకయకు పంపబడిన ప్రవక్త (అపొ. 15:22, 32) మరియు థెస్సలొనీక సంఘము స్థాపింపబడినప్పటి పౌలు యొక్క రెండవ సువార్త ప్రయాణములో పౌలుతో కూడా ఉండుటకు ప్రధానంగా ఇవ్వబడిన ఒక జతపనివాడు కూడా ఈయనే (అపొ. 15:40; 17:1-9). దీని తరువాత, ఈయన

కేవలం ఒకసారి మాత్రమే ప్రస్తావించబడ్డాడు, అంటే పేతురు 1 పేతురు పత్రికను సుమారు క్రీ.శ. 60-65 మధ్య బబులోను అని పేతురు పిలిచిన స్థలము నుండి వ్రాసినప్పుడు (1 పేతురు 5:12) సిల్వాను ప్రస్తావించబడ్డాడు. థెస్సలొనీకయులకు పౌలు వ్రాసిన మొదటి పత్రికకు ఈయన బహుశా పౌలుకు ఒక లేఖికుడు అయి ఉంటాడు; కాని, మనకు దీని విషయమై ఖచ్చితమైన సమాచారము ఏమి లేదు.

మూడవ వానిగా పేర్కొనబడిన **తిమోతి** ఒక గ్రీకు తండ్రికిని మరియు హెబ్రీ తల్లికిని జన్మించిన ఒక కుమారుడు, మరియు లుస్త్రలో జీవించాడు. యౌవనునిగా ఈయన సున్నతి చేయబడ్డాడు మరియు జతపనివానిగా పౌలుచే స్వీకరించబడ్డాడు (అపొ. 16:1-3). ఆయన యొక్క తల్లియు తల్లి యొక్క తల్లియు సుస్పష్టంగా క్రీస్తునకు విశ్వాసులుగా మారిన భక్తిగల యూదా స్త్రీలు (2 తిమోతి 1:5; 3:4-15). ఈయనను గూర్చి పౌలుకు చెప్పుకోదగిన రీతిలో మంచి అభిప్రాయం ఉంది (ఫిలిప్పీ. 2:19, 20).

పౌలు థెస్సలొనీకయలో ఉన్న **సంఘమునకు** ఈ పత్రికను వ్రాసాడు. "సంఘము"నకు మూలపదము ἐκκλησία (*ekklēsia*) అంటే "సమాజము." లేఖనములు దేవుని యొక్క సమగ్ర సమాజమును గూర్చియు (మత్తయి 16:18) మరియు స్థానిక సమాజములను గూర్చియు (1 కొరింథీ. 1:2) మాట్లాడుతున్నాయి. ఇదే పదము లౌకికపరమైన సమాజములకు కూడా, అనగా అపొస్తలులుల కార్యములు 19:32లో ఎఫెస్సులోని జనసమూహమునకు కూడా, ప్రయోగించబడింది. సందర్భంలో ప్రయోగించబడిన కొన్ని మారుడు పదములు మాత్రమే ఎటువంటి సమాజమును గూర్చి మాట్లాడుతున్నారో తెలుపగలదు. ఇక్కడి సమాజము **థెస్సలొనీకయులకు చెందినదిగా** చెప్పబడింది, అంటే ఈ సమాజములోని సభ్యులందరూ థెస్సలొనీక పట్టణమునకు చెందినవారిగానే ఉన్నారు అని అర్థము. ఈ సరాసరి పదసమూహము, "థెస్సలొనీకయుల సంఘము" ఇక్కడ మరియు 2 థెస్సలొనీకయులకు 1:1లో కూడా ప్రయోగించబడింది. సాధారణంగా, పౌలు కొన్ని స్థలముల "వద్ద" లేక "లో" ఉన్న సంఘమును లేదా పరిశుద్ధులను ప్రస్తావిస్తాడు. ఇక్కడ, ఆయన యొక్క శుభములు కొంత వ్యత్యాసముగా ఉన్నాయి, అంటే ఒక స్థానికతలో విస్తరించి ఉన్న ప్రజా సమూహమును గూర్చి మాట్లాడుతున్నాడు. Leon Morris ప్రకారము ఈ విశిష్ట పదసమూహము ఎందుకు ప్రయోగించబడినది అంటే పౌలు ఇంకా "తనదైన శైలిలో స్థిరపడలేదు," ఎందుకంటే ఈ రెండు పత్రికలు ఆయన వ్రాసిన మునుపటి పత్రికలకు చెందినవి గనుక.[1] అయినను, పౌలు రచనా శైలిలో ఇట్టి పురోగమనమును ఊహించడం అనేది సరియైన ఆలోచన కాదు.

ఇంకా, వారి సమాజము థెస్సలొనీక పట్టణములో నివసిస్తున్న ప్రజలందరితో కలిసి ఉన్నది కాదు, కాని **తండ్రియైన దేవునియందును ప్రభువైన యేసుక్రీస్తునందును ఉన్న** వారు మాత్రమే. పాపము వలన మనుషులందరూ దేవుని నుండి ఎడబాసారు (రోమా. 3:10, 23), కాని కొందరు మాత్రమే ఆయనతో సంధి చేయబడి (2 కొరింథీ. 5:19) "దేవునిలో" ఉన్నారు, మరియు దేవుడు వారికి ఆత్మీయపరంగా తండ్రి

అయ్యాడు (రోమా. 8:14-16; గలతీ. 4:6, 7). సంధి చేయబడిన వారు "క్రీస్తులో" బాప్తిస్మము పొందారు (రోమా. 6:3, 4; గలతీ. 3:26, 27). ఈ విధంగా దేవునిలోను మరియు క్రీస్తులోను ఉన్న థెస్సలొనీకయులకే ఈ పత్రిక వ్రాయబడింది.

థెస్సలొనీకయుల పట్ల **కృప** (χάρις, *charis*), అనగా దేవుని యొక్క అనుగ్రహము, ఉండునట్లు పౌలు కాంక్షించాడు. "కృప" అనునది తరచు గ్రీకు భాష మాట్లాడు యూదుల శుభవచనములలో ఉండేది. దీనికి తోడు, పౌలు **సమాధానము**ను εἰρήνη (*eirēnē*) కూడా వారిపై పలికాడు. గ్రీకులకు సమాధానము అంటే యుద్ధము లేకుండా ఉండటమే. కాని హెబ్రీ భాషలో అయితే, అది హెబ్రీ పదమైన שָׁלוֹם (*shalom*) యొక్క అర్థాన్ని ఇస్తుంది, ఈ పదము క్షేమమును మరియు ఒకని ఆత్మ యొక్క సంపూర్ణతను, అంటే ఒకవిధమైన సంపూర్ణ సంక్షేమాన్ని సూచించేదిగా ఉంది. యూదా శుభవచనములు సాధారణంగా షాలోము అనే పదమును కలిసి ఉంటాయి.

## థెస్సలొనీకయుల నిమిత్తమై కృతజ్ఞతలు తెలుపుట (1:2, 3)

**2-3 విశ్వాసముతోకూడిన మీ పనిని, ప్రేమతో కూడిన మీ ప్రయాసమును, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు, మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు, మీ అందరి నిమిత్తము ఎల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము.**

**వచనములు 2, 3.** పౌలు తరచు తన పత్రికలను "కృతజ్ఞతలు చెల్లించుడి" అనే పదసమూహముతో ప్రారంభించునట్లే, ఈ పదసమూహము εὐχαριστέω (*eucharisteō*) అనే గ్రీకు పదమునుండి వెలువడుతుంది (2 థెస్స. 1:3; 1 కొరింథీ. 1:4 చూడండి), ఈ పత్రికలో కూడా **దేవునికి కృతజ్ఞతాస్తుతులు** చెల్లించుచున్నాడు. థెస్సలొనీకయులలో బహుశా స్పష్టమైన మంచితనము కొంత ఉన్నట్లుగా ఉంది. పౌలుకు ప్రోత్సాహక కారణంగా వారు ఉన్నారు (1:8-10). [తన] **ప్రార్థనలయందు** [వారి] **విషయమై జ్ఞాపకము** చేసుకొనుచున్నానని వారిని గూర్చి పౌలు చెప్పున్నాడు. నిర్దిష్టమైన సంఘములు మరియు నిర్దిష్టమైన వ్యక్తులు పౌలు యొక్క ప్రార్థనలలో ఉండేవారు (2 తిమోతి 1:3). ఇంకా, ఆయన **ఎల్లప్పుడూ** దేవునికి కృతజ్ఞతలు చెల్లించేవాడనేది గమనార్హం. ఆయన కృతజ్ఞతతో యెడతెగక (5:17, 18) ప్రార్థించేవాడు.

**మానక జ్ఞాపకము చేసికొనుచు** అనే మాట 2వ వచనము యొక్క ఆలోచనను కొనసాగిస్తుంది. వారి ప్రార్థనలలో "దేవునికి కృతజ్ఞతలు" చెల్లించడంతో పాటు ఆయన మరియు ఆయన యొక్క జతపనివారు థెస్సలొనీకయుల ప్రయత్నములను "మానక జ్ఞాపకము చేసికొనుచున్నాము" అని అంటున్నాడు. ఈ ప్రార్థనలు **తండ్రియైన దేవుని** ఎదుటకు వెళ్తున్నాయని ఆయన పేర్కొన్నాడు. అంటే, ప్రార్థనలో అవి దేవుని

సింహాసనము ముందు ప్రస్తావించబడి ఉన్నాయి. ఆయన మన తండ్రి గనుక మనము ఆయన సింహాసనమునకు ధైర్యముతో వెళ్లగలుగుచున్నాము (హెబ్రీ. 4:16).

వారు కృతజ్ఞతలు చెల్లించిన నిర్దిష్ట విషయములు ఏమంటే, **విశ్వాస** మూలముగా చేయబడుతున్న థెస్సలొనీకయుల **పని**, **ప్రేమతో** కూడిన వారి **ప్రయాస**, మరియు **నిరీక్షణతో** కూడిన వారి **ఓర్పు**.

మూడు ప్రధానమైన క్రైస్తవ శుభవచనములు విశ్వాసము, నిరీక్షణ, మరియు ప్రేమ తరచూ మరి కొన్ని చోట్ల కూడా ప్రస్తావించబడ్డాయి (5:8; 1 కొరింథీ. 13:13; కొలస్సి. 1:3-5; 1 పేతురు 1:21, 22). అవి క్రైస్తవుని జీవితములో వేటిని ఉత్పన్నం చేస్తాయో (పెంపొందిస్తాయో లేదా ప్రేరేపిస్తాయో) వాటిని బట్టే అవి ప్రాముఖ్యమైనవి అనే సత్యాన్ని వాటి వక్కాణింపు సూచిస్తుంది. నిజమైన విశ్వాసము క్రియలకు దారితీస్తుంది (యాకోబు 2:14-17; హెబ్రీ. 11); గ్రీకు పదమైన *ἀγάπη* (*agapē*) నుండి సంగ్రహించబడిన ప్రేమ అనే పదము ప్రయాసను, లేదా "కష్టభరితమైన శ్రమ"ను ఉత్పన్నం చేస్తుంది; నిరీక్షణ అనేది ఓర్పును (సహనము లేదా దీర్ఘశాంతమును) కలిగిస్తుంది, అంటే వారు ఎదుర్కొంటున్న హింస మరియు ఇతర కష్టాలనధిగమించి వారు ముందుకు కొనసాగారు అని అర్థము. **మన ప్రభువైన యేసుక్రీస్తు**నందు నిత్యమహిమలో పాలుపొందుతాము అనే నిరీక్షణను బట్టి (రోమా. 8:18-25; 15:4) వారు ముందుకు వెళ్లగలిగారు.

*Agapē* అను పదముపై Ethelbert Stauffer చేసిన చర్చలో, తన జీవితము మరియు మరణముల ద్వారా యేసు *agapē* అనే మాట ద్వారా వివరించబడగలిగే ఒక నూతన వాస్తవికతను సృష్టించాడు అని ఆయన అంటాడు.[2] Morris ఈ మాటతో ఏకీభవిస్తూ అంటాడు,

> ఇది క్రొత్తనిబంధన అంతటిలో ప్రతిధ్వనిస్తుంది. వారు ఒక క్రొత్త పదాన్ని కనుగొనడం మాత్రమే కాదు, వారికి ఒక నూతన ఆలోచన కూడా వచ్చింది, ఎందుకంటే, యోహాను చెప్తున్నట్లుగా, మానవీయమైన ఏ ఒక్క కార్యము నుండి గాని లేదా ఆఖరుకు దేవుని పట్ల చూపుతున్న ప్రేమ నుండి కూడా *agapē* అనే పదమునకు అసలైన అర్థమును మనము తెలుసుకొనలేము. దీనిని కేవలము సిలువపై మనకొరకు సంపాదించబడిన పరిహార క్రయధన చెల్లింపులో బయలుపడుతున్న దేవుని గొప్ప ప్రేమ ద్వారానే (1 యోహాను 4:10) మనము తెలుసుకొనగలము.[3]

క్రొత్తనిబంధనలో *agapē* అను పదమునకు ఒక స్థాయిని ఇచ్చేది దేవుని యొక్క ఈ గొప్ప కార్యమే. నిజమైన *agapē* ను చూచిన తరువాత మనము *agapē* తో చేసే ప్రయాసలో దీనిని అనుకరించుటకు ప్రయత్నిస్తాము. *agapē* అనునది "ప్రేమలలో అత్యున్నతమైన ప్రేమ" అని A. T. Robertson అంటాడు.[4] క్రైస్తవులు "దేవునిలో ప్రేమింపబడినవారు [*ἀγαπάω*, *agapaō*, అంటే ఈ పదమునకు ఇది క్రియారూపక రూపము]" అని 4వ వచనములో చెప్పబడటాన్ని మనం గమనించాలి.

## థెస్సలొనీకయుల ఎన్నిక విషయమైన నిశ్చయత (1:4-6)

**[4-5]ఏలయనగా దేవునివలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి, అనగా మా సువార్త, మాటతో మాత్రముగాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీయొద్దకు వచ్చియున్న సంగతి మాకు తెలియును. మీ నిమిత్తము మేము మీయెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు. [6]పరిశుద్ధాత్మవలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి.**

**వచనములు 4, 5. సహోదరులు** (ἀδελφός, *adelphos*) అనేది పౌలు ఈ పత్రికలో తరచూ ప్రయోగిస్తున్న ప్రియమైన పదము (2:1; 3:2; 4:6; 4:10). థెస్సలొనీకయులకు వ్రాసిన ఈ రెండు పత్రికలలోనే ఈ పదము ఇరువది ఐదు సార్లు వస్తుంది. మనుష్యులందరూ **దేవునికి ప్రియమైనవారే** (ἠγαπημένοι ὑπὸ [τοῦ] θεοῦ, *ēgapēmenoi hupo [tou] theou*) (యోహాను 3:16 చూడండి), కాని క్రైస్తవులు మాత్రమే దేవుని యొక్క ప్రేమపూర్వక ఆనవాళ్లను అంగీకరించారు. కాబట్టి, ఒక ప్రత్యేకమైన విధములో క్రైస్తవులు "దేవునిచే ప్రేమింపబడిన" వారు, ఎందుకంటే క్రీస్తు ద్వారా వారు దేవునితో సంధి చేయబడ్డారు (2 కొరింథీ. 5:19). విధేయులైన వారు ఒక ప్రత్యేకమైన విధానములో దేవునితో ప్రేమలో ఉన్నారని యూదా 21 చెప్తుంది. దేవునితో ఈ ప్రత్యేకమైన సంబంధమును బట్టి, క్రైస్తవులు దేవునిచే ఎన్నిక చేయబడినవారు. **మీరు ఏర్పరచబడిన** ("మీ ఏర్పాటు"; KJV) సంగతి అని పౌలు వ్రాసినప్పుడు ఈ ఎన్నికను గూర్చే సంభోదిస్తున్నాడు.

సమాజము అంతయు ప్రధానంగా అన్యజనులు, కాని వారు ఇప్పుడు దేవునిచే ఎన్నుకొనబడినవారిలో, లేదా ఏర్పరచబడినవారిలో, అంటే పాతనిబంధనలో యూదులు దేవుని ప్రజలుగా ఉన్నట్లుగానే, వీరును ఉన్నారని పౌలు వారిని పునఃనిశ్చయత కలిగించాడు. దేవునిచే ఎన్నుకొనబడటం అనేది ప్రధానంగా దేవుని ప్రేమమీదను మరియు మనపట్ల ఆయనకున్న శ్రద్ధమీదను ఆధారపడి ఉంటుంది. ఆయన ముందు కదలకుంటే, సంధి అనేది జరిగేదే కాదు (యెషయా 64:6); కాని ఇటువంటి ఎన్నికచేయబడిన వారిలో చేర్చబడాలంటే మనుష్యులు అనుసరించవలసిన కొన్ని షరతులు ఉన్నాయి.

నిజానికి, "ఆత్మ పరిశుద్ధపరచుటవలనను మరియు సత్యమును నమ్ముటవలనను" ఒకరు ఎన్నుకొనబడతారు అని 2 థెస్సలొనీకయులకు 2:13 స్పష్టం చేస్తుంది. ఆత్మ కార్యము అనే దానియొక్క ప్రయోజనము లేకుండా ఉండి నమ్మిక లేకుండా ఉండేవారు (ఇందులోనే విధేయత కూడా ఉంటుంది) రక్షింపబడలేరు. ఈ విశ్వాసము లేదా నమ్మిక నిస్సందేహంగా నిరంతరమైన విశ్వాసమును (లేదా విధేయతను) చూరగొంటుంది, అంటే 2 పేతురు 1:5-11 లో చూచినట్లుగా, ఒకవేళ మనము మన ఏర్పాటును ఖచ్చితము చేసుకోవాలని

అనుకుంటే జ్ఞానము మరియు ఇంద్రియ నిగ్రహము అనే గుణములను కలిగి ఉండాలని తెలుపుతుంది (10వ వచనము). ఈ పత్రికలో కూడా, సత్యమును అనుసరించుట నుండి తొలగిపోలేనంతగా థెస్సలొనీకయులు రక్షింపబడియుండలేదు (3:5; 4:6; 5:6-9). మొదటిగా దేవుడు రక్షణ కొరకు ఒక గుంపును (అనగా విశ్వాసముంచి విధేయత చూపువారిని) ఎన్నుకున్నాడు, మరియు రెండవదిగా, ఒక గుంపును నాశనము కొరకు (అనగా విశ్వాసము మరియు విధేయత చూపనివారిని) ఎన్నుకొన్నట్లుగా సారాంశంలో మనము చెప్పగలము. మనము ఏ కోవకు చెందినవారమో మనమే నిశ్చయించుకోవాలి.

సరైన గుంపులో ఉండాలంటే, ఒకరు సువార్తకు విధేయులగుట ద్వారా ప్రారంభించి మరియు మన విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఇలా పెంచుకొనుట ద్వారాను మనము దేవుని మార్గములో కొనసాగుచు ఉందుము. ఈ ఆలోచనను కొలస్సి 3:12-17తో పోల్చండి, దేవునిచే ఎన్నుకొనబడిన వారు ఎలా ప్రవర్తించాలో ఎలా జీవించాలో అక్కడ మంచి వివరణ ఉంటుంది. దేవుడు వారిని ఎన్నుకొన్నాడని పౌలు వారికి చెప్తున్న విషయం గమనించండి. వారి మార్పును గూర్చిగాని దేవుడు అందుమూలముగా వారిని ఎన్నుకొన్నాడు అనే విషయమును గూర్చిగాని ఆయనకు ఎట్టి సందేహములు లేవు. వారు దేవునిచే ఎన్నుకొనబడ్డారని అపొస్తలుడు చెప్పడం ఈ క్రొత్త క్రైస్తవులకు పునఃనిశ్చయత కలిగించే విషయంగా ఉంది.

**సువార్త** అను పదమునకు అర్థము “శుభవార్త.” ఈ క్రమంలో, శుభవార్త ఏమనగా మన పాపముల నుండి క్రీస్తు ద్వారా రక్షించబడగలం అనే అవకాశం ఉన్నది అనడమే. ఈ విధంగా ఈ సువార్త మొదటిగా దేవునికి చెందింది (2:8, 9), కాని ఇది పౌలు మరియు తిమోతిలకు కూడా చెందినదిగా ఉంది, ఎట్లనగా వీరు ఈ సువార్తను అంగీకరించారు, అనుసరించారు, మరియు ప్రకటించారు. సువార్త తమ జీవితాలలో ఒక భాగమయ్యింది. దాని ప్రాథమిక మూలములు (1 కొరింథీ. 15:1-11) సువార్తను ప్రకటించిన మిగతా నిజమైన ప్రసంగీకులు ప్రకటించినట్లుగానే ఒకేవిధమైనవిగా ఉన్నాయి (అపొ. 2:22-36తో దీనిని పోల్చి చూడండి). ఈ మూలములు సుస్పష్టంగా **వాక్యములో** ప్రకటించబడ్డాయి; కాని ఇవి ఉన్నప్పుడు ప్రసంగమునకు శక్తి తోడైంది (అపొ. 17:1-9), ఎంతగా అంటే, “దైవభక్తి కలిగిన అనేకమంది గ్రీకు దేశస్థులు” ప్రేరేపించబడ్డారు. **శక్తితోను** అనే పదము గ్రీకు పదమైన δύναμις (*dunamis*) నుండి గ్రహించబడింది మరియు దీని అర్థము పదముల సందేశముతో మాత్రమే ధరించబడలేదు గాని ప్రత్యేకంగా “శక్తితో,” అనగా ఆ సందేశము వెనుక ఒక దైవికమైన వాస్తవికతతో ధరించబడియున్నారు అని అర్థము.[5] ఈవిధంగా శక్తివంతంగా ప్రకటించుటకు దేవుడు వారికి ఎలా సహాయము చేశాడో అనే విషయాన్ని పౌలు బహుశా ఇక్కడ తెలుపుతున్నాడు. వారి మాటలలో వట్టి మోత మాత్రము లేదు; కానీ, వారు **సంపూర్ణ నిశ్చయతతో** వారు మాట్లాడారు. ఈ శక్తి **పరిశుద్ధాత్మ**తో కూడా

ముడిపేయబడియుంది, బహుశా ఇక్కడ ఆత్మ ఉన్నప్పుడు పౌలు చేసిన ఆశ్చర్య క్రియలను, అనగా ప్రకటించబడుతున్న మాటలలో దేవుని ప్రసన్నతను నిశ్చయించిన ఆ కార్యములను, సూచిస్తున్నట్లుగా ఉంది (1 కొరింథీ. 2:4, 5; 2 కొరింథీ. 12:12; హెబ్రీ. 2:1-4 చూడండి).

తరువాత, థెస్సలొనీకయులతో ఉన్నప్పుడు వారు ఎలా ప్రవర్తించారో అనే విషయాన్ని ప్రస్తావిస్తున్నాడు. [వారి] **యెడల** [వీరు] **యెట్టివారై ఉన్నారో** ఆ సహోదరులు ఎరుగుదురు అని పౌలు చెప్పడం ఇక్కడ మనం గమనించాలి. ఈ మాటలలో కొంత మేర స్వయం - సమర్ధన కనబడుతుంది, ఇది 2వ అధ్యాయములో ఇంకా లోతుగా చెప్పబడింది. స్వార్థపూరితమైన అభీష్టాలను నెరవేర్చుకొనుటకు పౌలు మరియు అతని జతపనివారు పనిచేయలేదు; కాని వారు అంతయు [వారి] **అందరి నిమిత్తము** చేసారు. వారి కాలంలో గర్జిస్తున్న అనేకమంది ప్రసంగీకులతో పోల్చితే వీరి జీవితములు చాలా వ్యత్యాసముగా ఉన్నాయి. కాబట్టి, వారు ఎన్నుకొనబడినవారు అని పౌలు చెప్పడానికి ఒక కారణం ఆత్మపూర్ణమైన సందేశమును వారికి నైతికంగా శుద్ధంగా ఉన్నట్టి మరియు యథార్థమైన మనుష్యులు బోధించారు గనుక. అయినను, తన నిశ్చయతకు రెండవ కారణము కూడా ఉంది: అదేమంటే, థెస్సలొనీకయులు ఆ వాక్యమును అంగీకరించిన విధానము (6వ వచనము చూడండి).

**వచనము 6. పోలి నడచుకొనువారు** (μιμητής, *mimētēs*) అనగా ఇతరులను చూచి, ఆ వ్యక్తిని ఒక మాదిరిగా ఉంచుకొనే వారు. తాను ప్రభువు కొరకు యథార్థంగా జీవించుటకు ప్రయత్నిస్తున్నాడని పౌలుకు తెలుసు గనుక (1 కొరింథీ. 4:4), తనను పోలి నడచుకొనునట్లు (1 కొరింథీ. 11:1), ప్రాముఖ్యంగా **ప్రభువును** పోలి నడచుకొనునట్లు ఆయన ఇతరులను వేడుకొనగలడు. థెస్సలొనీకయులు పౌలును మరియు అతని అనుచరులను పోలి నడచుకొనుటకు ప్రయత్నించారు; కాని వారి ద్వారా వారు నిజానికి "ప్రభువును" పోలి నడచుకొనుచున్నారు, ఎందుకంటే పౌలు చాలా జాగ్రత్తగా ప్రభువు చూపిన మాదిరిని అనుసరిస్తున్నాడు గనుక (1 కొరింథీ. 11:1; 4:16). మన ద్వారా మారిన వారు నేడు సహజంగానే మనలను పోలి నడుచుకొంటారు. వారు మనలో రాజ్యమును మొదటి స్థానములో ఉంచి ఆయన కొరకు త్యాగమవ్వడానికి సిద్ధంగా ఉండడం చూస్తారా, లేదా మన బోధ కేవలం "మాటలలో మాత్రమే" అనియు, ఐహికమైన ఆశక్తులు మొదటి స్థానంలో ఉన్నాయి అనియు, మరియు త్యాగమునకు గల అర్థము మనకు అంతగా తెలియదు అనియు అనే విషయాలను చూస్తారా? క్రైస్తవ్యం యొక్క నిజమైన బోధకులు వారి జీవితాల ద్వారాను అలాగే తమ మాటల ద్వారాను బోధించబద్ధులైయున్నారు.

**గొప్ప ఉపద్రవము** ఉన్నప్పటికీ ఈ సహోదరులు విశ్వాసములో కొనసాగారు, బహుశా ఎందుకంటే అనుసరించుటకు వారికి మంచి మాదిరిలు ఉన్నాయి గనుక. ఈ పదసమూహము కష్టమైన శోధనలను సూచిస్తుంది. వారి శోధనలకుగల మూల కారణం యూదులు (అపొ. 17:5-9) మరియు, బహుశా వారి తోటి గ్రీకులు కూడా

అయి ఉండవచ్చు (2:14; 2 తిమోతి 3:12 చూడండి).

**పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందము** అంటే దేవుని సందేశము పట్ల విధేయత చూపునట్లు ఒకరు తమ హృదయమును తెరచినప్పుడు, పరిశుద్ధాత్మ ఏదొక విధంగా అతనికి ఆనందాన్ని ఇస్తుంది. నిజానికి, మనలను సృష్టించిన వానితో మనము సంధి చేయబడ్డాము గనుక మనము ఎదుర్కొనే ప్రతిఒక్క దానిని ధైర్యముగా ఎదుర్కొనగలము అని తెలుసుకోవడం చాలా సంతోషకరమైన విషయం. అపొస్తలుల కార్యములు పుస్తకములో క్రొత్తగా మార్పుచెందిన వారు అనుభవించిన ఆ ఆనందము యొక్క వివరణను గమనించండి (8:39; 16:34).

ఈ సంతోషము హింసల ద్వారా వారు అనుభవించిన శ్రమవలన కలిగిన వారి దుఃఖముపై జయించి నిలిచిందని థెస్సలొనీకయులు భావించారు. వారిలో ఉన్న అంతర్గత శాంతి, జీవితములో ఉన్న ప్రతివిధమైన బాహ్య పరిస్థితులను అణగద్రొక్కింది (రోమా. 8:18తో పోల్చి చూడండి).

వారు వాక్యమును అంగీకరించిన తీరు, మరియు వారి హృదయములలో ఆత్మ ఇచ్చిన తత్సంబంధిత ఆనందము, ఈ రెండూ థెస్సలొనీకయులు ఎన్నుకొనబడినవారిలో ఉన్నారని పౌలు ఎందుకు చెప్తున్నాడో మనకు తెలుపుతున్నాయి.

## థెస్సలొనీకయుల మాదిరి యొక్క ప్రభావం (1:7-10)

**[7-8]కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి; ఎందుకనగా మీయొద్దనుండి ప్రభువు వాక్యము మాసిదోనియలోను అకయలోను మ్రోగెను; అక్కడమాత్రమే గాక ప్రతి స్థలమందును దేవునియెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక, మేమేమియు చెప్పవలసిన అవశ్యములేదు. [9-10]మీయొద్ద మాకెట్టి ప్రవేశము కలిగెనో, అక్కడి జనులు మమ్మునుగూర్చి తెలియజెప్పుచున్నారు. మరియు మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవముగలవాడును సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలోనుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు, పరలోకమునుండి వచ్చునని యెదురు చూచుటకును, మీరేలాగు దేవుని వైపునకు తిరిగితిరో ఆ సంగతి వారే తెలియజేయుచున్నారు.**

**వచనములు 7, 8.** పౌలు యొక్క కాలములో, అకయ మరియు మాసిదోనియలు రోమా సామ్రాజ్యములోని రెండు రాష్ట్రములు. **అకయ** అను ప్రాంతము నేడు మనం గ్రీసు అని పిలుస్తున్న దేశము యొక్క దక్షిణ ప్రాంతమును మరియు కొరింథీ మరియు ఏథెన్సు పట్టణములను కలిగియుంది. **మాసిదోనియ** పట్టణము బెరయ, ఫిలిప్పీ, మరియు థెస్సలొనీకలతో పాటు నేడు మనం గ్రీసు అని పిలుస్తున్న దేశము యొక్క ఉత్తర ప్రాంతమును కూడా కలిగియుంది. థెస్సలొనీకయులు మొదట తనను మరియు

తన జతపనివారిని పోలి నడచుకొనువారుగా ఉండి (6వ వచనము) ఆ తరువాత సమీపములో ఉన్న విశ్వాసులకు వారే ఒక "మాదిరి"గా (NIV) లేదా **ఉదాహరణ**గా మారారని పౌలు అంటున్నాడు. "ఉదాహరణ" అనే మాట τύπος (*tupos*) నుండి వస్తుంది, దీని అర్థము దెబ్బవలన ఏర్పడిన మచ్చ, యోహాను 20:25లో వలె ఒక అచ్చు, ఒక మాదిరి, లేదా ఒక విధానము.[6] మునుపు గమనించినట్లుగానే, పౌలు క్రీస్తును పోలి నడచుకొన్నట్లు వారు పౌలును పోలి నడచుకున్నారు (1 కొరింథీ. 11:1).

ఒక వ్యక్తి ప్రభువును మరియు అతని నమ్మకమైన దాసులను పోలి నడచుకోవడం యొక్క పరిమాణం ఆయన ఎంతటి మాదిరిగా ఉన్నాడో అని తెలిపే ఒక కొలమానం, ఇది ఇతరులను ప్రోత్సహించి వారిపై ప్రభావం చూపుతుంది. వారి యొక్క మాదిరి ఇతరులపై ఎంతగా ప్రభావం చూపిందో అనే విషయం థెస్సలొనీకయులు కూడా బహుశా గమనించి ఉండరు, కాని ప్రజల యొక్క మాదిరి ఇతర ప్రజలపై తప్పక ప్రభావం చూపుతుంది, అది మంచిగా అయినా కావచ్చు *లేదా* చెడుగా అయినా కావచ్చు. వీరి యొక్క మాదిరి బహుశా అప్పటికే మాసిదోనియ మరియు అకయలో ఉన్న వందలకొలదీ విశ్వాసులపై ప్రభావం చూపి ఉంటుంది. క్రొత్తనిబంధనలో ఇతరులకు మాదిరిగా ఉన్నట్లుగా చెప్పబడిన సంఘము ఈ సంఘము మాత్రమే. ఈ **విశ్వాసులు** వాస్తవంగా సువార్తకు విధేయులైన వారు అనుకోండి! అపొస్తలుల కార్యములు 2:41లో బాప్తిస్మము పొందిన వారిని కూడా 44వ వచనములో "విశ్వాసులు"గానే గుర్తించారు.

ఈ వచనము, 9 మరియు 10 వచనములతో కలిపి, అసలు థెస్సలొనీకయులు ఏవిధంగా "మాదిరి"గా ఉన్నారో తెలియజేస్తుంది. అధ్యాయము యొక్క ఆఖరు వచనములలో వారు మాదిరిగా ఉన్నారనే ఆలోచన కొనసాగించబడింది. **ప్రభువు వాక్యము** (అనగా సువార్త) అలాగే **దేవుని యెడల** వారికున్న (అనగా ఆయన సందేశమును వారి ప్రమాణముగా స్వీకరించుట) వారి విశ్వాసము (πίστις, *pistis*) **మ్రోగింది.** ప్రస్తుతము వారికున్న విశ్వాసము యొక్క మూలము విగ్రహములు కావు, కాని నిజమైన దేవుడు.

"మ్రోగెను" అనగా ఒక ఉరుము లేదా ఒక బూర ధ్వనించినప్పుడు కలిగే ప్రతిధ్వని లేదా మారుమ్రోగుట. ఇక్కడ ప్రయోగించబడిన క్రియారూపము అది మ్రోగింది మరియు ఇంకా మ్రోగుతూనే ఉంది అనే విషయాన్ని సూచిస్తుంది. అంటే, థెస్సలొనీకయలోని సంఘము ధ్వనించే ఒక బల్లగా మారింది. ఇది సంభవించుటకు అవకాశము ఉన్నదనే వాదనకు బలము ఎలా చేకూరుతుందంటే ఆ పట్టణములో నిరంతర వాణిజ్య కార్యకలాపాలతో నిండిన ఒక మహోన్నతమైన ఓడరేవు ఉంది మరియు అది తూర్పు నుండి పడమరకు వెళ్లుతున్న ప్రధాన రోమా రహదారి మార్గంలో ఎగ్నేషియన్ దారిలో ఉంది. ఈ విధంగా వారి నుండి సువార్తయు మరియు వారు సువార్తను అంగీకరించారనే విషయము **మాసిదోనియ** మొదలు, క్రింది **అకయ** వరకు మరియు ప్రతి **స్థలమందును** ("ప్రతిచోట"; NIV) వ్యాపించింది.

"ప్రతిస్థలము" అనే మాట బహుశా ఒక అలంకారము - ఒక అతిశయోక్తి, కాని ఇది మోసగించే క్రమంలో మాత్రం ప్రయోగించబడలేదు. పౌలు మరియు అతని అనుచరులు **ఏమియు చెప్పవలసిన అవశ్యము** లేనంతగా సందేశము అంతవరకు తీసుకొనిపెళ్లబడింది అనే విషయాన్ని ఇది ప్రభావంతంగా తెలియజేస్తుంది. వారు ఎదుర్కొన్న ప్రజలలో ఎక్కువ మంది అప్పటికే ఈ వార్తను వినిన వారు. రెండు విధానముల ద్వారా సందేశము బహుశా ప్రకటించబడింది: మొదటిగా, అటుగా ప్రయాణిస్తున్న ప్రజలు వారిద్వారా ఉపదేశించబడి మార్చబడుట ద్వారాను, మరియు రెండవదిగా, ప్రకటించునట్లు వారి సభ్యులను బయటకు పంపే తమ ప్రయత్నముల ద్వారాను.

సువార్త మన నుండి మ్రోగి మన విశ్వాసము తెలియజేయబడునట్లు మనము థెస్సలొనీకయుల యొక్క "మాదిరి"ని అనుసరించవలసిన వారముగా లేమా?

**వచనములు 9, 10.** ఈ వచనము, 10వ వచనముతో కలిపి, ఇతరుల నుండి పౌలు మరియు అతని అనుచరులు తరచూ వింటున్న కథలోని ముఖ్యమైన విషయాలను తెలుపుతుంది. నిజమైన **ప్రవేశము**, లేదా "స్వాగతం" (RSV) వారికి కలిగింది.

థెస్సలొనీకయులు **తిరిగిరి.** NIV అనువాదము ఇదే పదమును "మారారు" అని అనువదించి ఈ మార్పు అనేది లేకుండా వ్యక్తి "పరలోక రాజ్యము"లో పాలిభాగస్తుడు కాలేడు అని చెప్తుంది (మత్తయి 18:3). విశ్వాసము మరియు పశ్చాత్తాపము, లేదా మనస్సు మార్పు, వారి జీవనశైలిలో మార్పును తెచ్చాయి. "తిరుగుట" అనే పదం ἐπιστρέφω (*epistrephō*) నుండి వస్తుంది, ఇది తిరుగుట అనే మాటకు పాత క్రియారూపము. ఇది అపొస్తలుల కార్యములు పుస్తకములో సాధారణంగా ఒకరు దేవునితట్టు "తిరుగుట" అనే విషయమై ప్రయోగించబడింది (అపొ. 3:19 చూడండి).[7]

ఈ మార్పు **విగ్రహముల నుండి**, లేదా శిల్పముల నుండి, అంటే జీయుస్ (ద్యుపతి), అపొల్లో, అర్తెమి (రోమా దేవతయైన డయానకు దేవేరి) అనే దేవతలను నుండి కలిగినట్లుగా తెలుస్తుంది; దేవతలు కేవలం ఊహలలో మాత్రమే ఉండేవారు గనుక, శిల్పమే అసలు నిజముగా ఆరాధింపబడేది. మాసిదోనియలో జరుపుకొనే చాలా పండుగలు మరియు శెలవుదినములు ఇట్టి దేవతల చుట్టూ నిర్మించబడినవే, మరియు వీటికి కట్టిన ఆలయములు వారి సామాజిక జీవితమునకు కేంద్రబిందువుగా ఉండేవి. తమ ఇరుగుపొరుగు వారితో అటువంటి కార్యక్రమములకు వెళ్లకుండా ఉండునట్లు ఈ క్రొత్త క్రైస్తవులు ఇష్టపడాలి. వారు కొంత అనుకూలమైన రీతిలోనే శ్రేష్టమైన దాని తట్టు - అనగా **జీవముగలవాడును సత్యవంతుడునగు దేవుని** తట్టు - తిరిగారు, ఈ దేవుడు భుజములపై మోయబడే విగ్రహముల వలె మరణించినవాడో లేదా క్రియారహితుడో కాదు (యెహో. 3:10; యిర్మీ. 10:1-7). కల్పనలతో కూడిన ఊహలలో విహరించే విగ్రహములతో పోల్చితే దేవుడు "సత్యవంతుడు," లేదా వాస్తవమైనవాడు (1 కొరింథీ. 8:4-6).

థెస్సలొనీకయులు సత్యవంతుడగు ఈ దేవుని ఆరాధించుటకు గాను ఆయన తట్టు తిరిగారు. **దాసులగుటకు** అని అనువదించబడిన δουλεύω (*douleuō*) అనే గ్రీకు పదము, నిజానికి "బానిస వలె" సేవించుటకు అనే అర్థాన్ని ఇస్తుంది, మరియు ఇది నిరంతర సేవను సూచిస్తుంది. క్రైస్తవ్యం అనగా ఈ భూమిపై తమ శేష జీవితములను సంపూర్ణంగా ఇచ్చివేయడం (రోమా. 6:15-18). పరిచారమును గూర్చిన పరిపూర్ణ మాదిరిని యేసు మనకు ఇచ్చాడు (మత్తయి 20:28). విషయమును సరిగా పరిగణిస్తే మన పరిచారము కూడా అంతే ఆనందంగా ఉంటుంది.

9వ వచనములో థెస్సలొనీకయులు పరిచారము చేసినవారిగా కనబడుతున్నారు. ఇక్కడ చూస్తే వారు ఎదురు చూచుచుండగానే వారు సేవిస్తున్నారు అని తెలుసుకుంటాం. **యెదురు చూచుట** అనే మాట గ్రీకు పదమైన ἀναμένω (*anamenō*) నుండి వస్తుంది. యేసు యొక్క రాకడ కొరకు వారు యెదురు చూస్తున్నారు. Robertson అంటారు *anamenein* అనేది వర్తమాన ధాత్వర్థములో ఉంది కాబట్టి ఇది సరళముగా ఉండునట్టిది, అంటే "యెదురు చూస్తూ ఉండటం."[8] క్రైస్తవులు ఆయన యొక్క రాకడ విషయంలో "నిబ్బరమైన ఆశతో" ఉన్నారు.

ఈ వచనములలో, పౌలు మునుపు వారికి బోధించిన విషయాలను గూర్చిన సారాంశం మనకు కనబడుతుంది. (ఇతర అన్యజనులతో ఆయన చేసిన ప్రసంగముల కొరకు అపొస్తలుల కార్యములు 14:15-17; 17:22-31 చూడండి.) తాను తిరిగి వస్తానని యేసు వాగ్దానము చేసాడు (యోహాను 14:3), మరియు విధేయులైన వారికి ఆయన రాకడ గొప్ప ఆశీర్వాదకరముగా ఉంటుంది, కాబట్టి వారు ఆయన కొరకు "ఆశతో కనిపెట్టుచున్నారు" (ఫిలిప్పీ. 3:20). ఈ కారణము చేత, దేవుని యొక్క దైవికమైన **కుమారుని** రాక నిమిత్తము పరిపూర్ణత చెందిన క్రైస్తవులు నిబ్బరముగల ఆశను అనుభవిస్తున్నారు. **ఆయన** [అనగా తండ్రి] **మృతులలో నుండి ఆయనను** [అనగా కుమారుని] **లేపినప్పుడు** (1 పేతురు 1:3; అపొ. 2:24-33) ఆయన యొక్క దైవత్వము ఋజువుపరచబడింది. జీవముగల ఈ యేసే - మృతతుల్యమైన విగ్రహములకు విరుద్ధంగా - మన ఆరాధనకు కేంద్రబిందువై ఉండాలి.

ఇదే యేసు **రాబోవుచున్న ఉగ్రత నుండి మనలను తప్పించగలవాడు**, ఎందుకంటే మనము గొప్ప అపాయములో ఉన్నాము. నరకములో నాశనము, నిత్యమైన శిక్ష, ఇవన్నియు అంత ప్రసిద్ధము కాకున్నను ఇవి పరిశుద్ధ గ్రంథంలో ఉన్నవే. కాలము అంతమైనప్పుడు అవిధేయులపై దేవుడు తన ఉగ్రతను కురిపిస్తాడని అని ఇక్కడ పునరుద్ఘాటన చేయబడింది. మానవుని ఉగ్రత వలె దేవుని యొక్క ఉగ్రత ప్రతీకారేచ్ఛతో కూడినదో లేక నియంత్రించుకొనలేనిదో కాదు; కాని, తప్పుపట్ల మరియు దుష్టత్వము పట్ల ఆయకున్న బలమైన భావమే "లెక్కలు సరిచూసుకొనులాగున" దేవుని చేస్తుంది. మన ప్రేమకంటే దేవుని ప్రేమ యెంత లోతుగా ఉంటుందో, ఆయన ఉగ్రతయు అంతటి తీవ్రమైనది. ఇతర వాక్యభాగములు కూడా అవిధేయులైన వారిపై వచ్చే ఆయన ఉగ్రతను గూర్చి చెప్తున్నాయి (2:16; అపొ. 17:28-31; రోమా. 2:5-

8). ఈ విధంగా మానవుడు బాధననుభవించాలని దేవుడు అనుకోవడం లేదు. వారు ఈ శిక్ష నుండి తప్పించుకోవాలని, లేదా దాని నుండి విడిపించబడాలని ఆయన కోరుతున్నాడు; కాబట్టి క్రీస్తు ద్వారా ఆయన తప్పించుకొనుటకు ఒక మార్గమును చేసాడు. థెస్సలొనీకయులు (మరియు విశ్వాసముగల క్రైస్తవులు అందరు) యేసు ద్వారానే ఈ ఉగ్రత నుండి "విడిపించబడ్డారు."

## అన్వయము

కొన్ని సంవత్సరముల క్రితం, ఒక సభలో మాట్లాడుటకు వెళ్లడానికి ఒక సువార్త సందేశకుడు రైలుబండిలో ప్రయాణిస్తున్నాడు. రైలుబండిలో, ఒక సంస్థలో పనిచేసే వేరొక ప్రసంగీకునికి ఎదురుగా ఆ మధ్యమార్గము ప్రక్కన కూర్చున్నాడు. ఆ ప్రయాణ సమయంలో, ప్రభువు యొక్క రాకడను గూర్చి ఒక సంభాషణలోనికి వారు ప్రవేశించారు. సంస్థకు చెందిన ఆ ప్రసంగీ అన్నాడు, "రానున్న మూడు సంవత్సరములలో దేవుడు తిరిగి వస్తాడు అని ఆయన నాకు చెప్పాడు" అని. అప్పుడు సువార్త సందేశకుడు మాట్లాడుతూ, "మార్కు 13:32, 33లో ఆయన అలా నీకు చెప్పలేదు అని ప్రభువు నాకు చెప్పాడు" అని అన్నాడు. నిజంగా, ఆ సువార్త సందేశకుడు చెప్పినదే సత్యము. యేసు ఎప్పుడు తిరిగి వస్తాడో ఎవరికి తెలియదు, కాని థెస్సలొనీకయులకు పౌలు వ్రాసిన రెండు పత్రికల ద్వారా మనము ఆయన యొక్క రాకడను గూర్చి అనేక విషయములను తెలుసుకొనగలము.

థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి మరియు రెండవ పత్రికలు యేసు యొక్క రాకడపై తమ దృష్టి సారిస్తున్నాయి. థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక రెండవ రాకడను గూర్చి ఒక సరిసమానమైన దృక్పధాన్ని ఇస్తుంది. చదువరులు మరలా వారు మారుమనస్సు పొందినప్పటి కాలమును జ్ఞాపకము చేసుకోవాలని (1:1-3:13), వారి యొక్క సమర్పణను తమంతట తాము సరిచూచుకోవాలని (4:1-12), మరియు క్రీస్తు యొక్క రాకడ కొరకు ఎదురు చూడాలని (4:13-5:11) ఇది ఆహ్వానిస్తుంది.

### బయల్పాటు యొక్క ప్రక్రియ (1:1)

గ్రంథముల యొక్క గొప్ప మర్మములలో ఒకటి ఏమనగా అవి వచ్చిన విధానము. దేవుడు వారికి ఎలా దయచేసెనో అన్న చిన్న చిన్న వివరణలు మనకు తెలుసుకోలేనప్పటికీ, విస్తృత పరిధిని మనము తెలుసుకొనవచ్చు.

1 థెస్సలొనీకయులకులోని ఈ మొదటి వచనములో, దేవుడు తన వాక్కును మనయొద్దకు తెచ్చిన విధానము స్పష్టమవుతున్నది.

*పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు తన బయల్పాటును ఇచ్చెను.* 1వ వచనములోని ఈ సత్యము సూత్రప్రాయము మాత్రమే, కానీ ఇది 5వ వచనములో స్పష్టమైన

అంగీకారము. ఇక్కడ మనము బైబిలు బయల్పాటు యొక్క దైవిక ఉత్పత్తిని చూడగలము.

ఈ లేఖలు వాటిమీద కట్టబడియున్నవని పౌలు థెస్సలొనీకయులకు జ్ఞాపకము చేసెను. అవి సంఘమంతటి కొరకు ఉద్దేశింపబడినవి (1 థెస్స. 5:27). ఎవరైతే పత్రికలను అనుసరించారో వారి కొరకు సంఘము ప్రత్యేకముగా కనిపెట్టవలెను (2 థెస్స. 3:14). అతడు కొలస్సయులతో చెప్పినట్లుగా, ఈ పత్రికలు బహిరంగముగా సభలో చదువవలెను (కొలస్సి. 4:16). పత్రికల వెనుక ఉన్న పరిశుద్ధాత్మ యొక్క ప్రేరణను పౌలు యొక్క బోధనలు చూపుతున్నాయి.

*ఒక మానవ సాధనము ద్వారా తన బయల్పాటు మనదగ్గరకు వచ్చినది.* తన చిత్తమును నెరవేర్చుకొనుటకు దేవుడు మానవుని ఉపయోగించుకొనెను. థెస్సలొనీకయలో ఉన్న సంఘమునకు పౌలు వ్రాసినట్టుగా, పరిశుద్ధాత్మ ద్వారా మరియు వలన ప్రేరణ కలిగిన ఈ దైవావేశముగల వర్తమానికుని దేవుడు మార్గదర్శకం చేసెను. ఇక్కడ మనము బయల్పాటు యొక్క ఛానల్ ను చూడగలము.

*వ్రాతల ద్వారా దేవుడు తన వాక్యమును మనకిచ్చెను.* అది వ్రాయబడిన సందేశము అనగా ఒకడు తన చేతిలో పట్టుకొని చదివగలిగిన బయల్పాటు. ఈ ఆలోచనలో బయల్పాటు యొక్క సాధనమును మనము చూడగలము. మన మనస్సుల ద్వారా దేవుడు మనలను వెతుకుతున్నాడు; మనము చదువవలెనని, అర్థముచేసుకొనవలెనని, మరియు అప్పుడు తన సందేశము మీద స్పందించాలాని అతడు కోరుకొంటున్నాడు.

*ఒక సందర్భము ద్వారా దైవిక బయల్పాటు వచ్చెను.* ప్రపంచమంతటా అవసరమైన తెలిసిన ఒక సత్యమును తెలియజేయుటకు స్థానిక సమూహములో ఒక పరిస్థితి యొక్క అవసరమును తీర్చేందుకు ఇయ్యబడిన ఒక బయల్పాటును దేవుడు ఉపయోగించుకొనెను. అతడు ఒక ప్రత్యేకమైనది తీసుకొని, దానిని సాధారణము చేసెను. "పౌలు యొక్క పత్రికలు నిజమైన అత్యవసరతలను తీర్చేందుకు [వ్రాయబడిన] . . ., సమయముల కొరకు ఉన్న కరపత్రికలు,"[9] అని A. T. Robertson చెప్పెను.

ఆ సమయములో హింసను అనుభవిస్తున్న, థెస్సలొనీకయుల గూర్చి పౌలు ఆందోళన చెందెను. వారు విశ్వాసములో యువకులుగా ఉన్నారు మరియు చాలా అపార్థములు కలిగియున్నారు, ప్రత్యేకముగా యేసు యొక్క రాకను గూర్చి. వాటిలోని కొన్ని దురభిప్రాయములను పారద్రోలుటకు పౌలు ఈ మొదటి పత్రికను వారికి వ్రాసెను. పరిస్థితులు జన్మింపజేసిన దేవుని బయల్పాటు యొక్క ఈ భాగమును ఇక్కడ మనము చూడగలము.

దేవుని యొక్క బయల్పాటు ఎంత గొప్పది! అది లేకపోతే, మనకొరకు ఉన్న తన చిత్తమును తెలుసుకొనే ఆశే మనకు లేదు. అది ఉన్నట్లైతే, సమయము మరియు నిత్యత్వము కొరకు తన పరిపూర్ణ మార్గదర్శకత్వమును మనము కలిగియుంటాము.

మనుష్యుని వాక్కు వలె కాక, దేవుని వాక్కు వలె అది స్వీకరింపబడవలెను. EC

## క్రైస్తవుడు ఎవరు? (1:1)

మనం జాగ్రత్తగా జవాబు ఇయ్యవలసిన శాశ్వతముగా ప్రాముఖ్యమైన ప్రశ్న ఇది, మన జవాబు దేవుని జవాబును మాత్రము ప్రతిబింబించేదిగా ఉండవలెను. ఈ పత్రికలో పౌలు యొక్క ఆరంభ వ్యాఖ్యలు ఒక క్రైస్తవుని గూర్చిన దేవుని చిత్రము యొక్క సంగ్రహావలోకనమును మనకు ఇస్తుంది.

*సంఘములో భాగమైనవాడు ఒక క్రైస్తవుడు.* పౌలుకు సంబంధించి, క్రీస్తు యొక్క సంఘములో కూడా భాగము కానివాడు క్రైస్తవుడు కాలేడు. థెస్సలొనీక సంఘము ఎవరినైతే కలిగియున్నదో వారికే ఈ పత్రిక వ్రాయబడినది. అంటే, ఈ సంఘము థెస్సలొనీకయలోని క్రైస్తవులను కలిగియుంది.

*దైవిక పరిధిలో లేదా రాజ్యములో ఉన్నవాడే ఒక క్రైస్తవుడు.* సంఘము దేవుని యందు మరియు ప్రభువైన యేసునందు ఉన్నదని పౌలు చెప్పెను. థెస్సలొనీకయులు తమ ఆత్మీయ జీవితమును దేవుడు లేదా క్రీస్తు యొద్దనుండి తీసుకొనిరి, మరియు వారు దేవుడు లేదా క్రీస్తు యొక్క నాయకత్వము లేదా ప్రభావము క్రింద ఉన్నారు. సంఘము వలె, దేవునితో మరియు క్రీస్తుతో వారు చాలా దగ్గరగా సమైక్యమయ్యిరి అది దేవునిలో మరియు క్రీస్తులో వారు జీవించారని మనము చెప్పవచ్చు. ఏమి శ్వాస తీసుకొనే ఆలోచన!

*దేవుడు అనుగ్రహించు ఆశీర్వాదములు పొందుకొనేవాడే క్రైస్తవుడు.* పౌలు స్వేచ్ఛగా కృపయు సమాధానము కలుగును గాక అని వారితో చెప్పగలిగెను. సమాధానము అనేది కలహములు లేకపోవుట కంటే ఎక్కువైనది. క్రొత్తనిబంధన సమయాలలో అది ఆత్మ సంపూర్ణతకు మరియు శ్రేయస్సుకు ఫలితముగా ఉన్న దేవునికి మానవునికి మధ్య ఉన్న సమాధానము.

*క్రీస్తులో* ఉన్నవారికి మాత్రమే కృపయు సమాధానము కలుగును. “తన ఆశీర్వాదములు పొందుకొనులాగున మీరు క్రీస్తులోకి వచ్చెదరని నేను ఆశిస్తున్నాను” అని పౌలు చెప్పనవసరము లేదు. వారు అప్పటికే క్రీస్తులో ఉన్నారు, మరియు దేవుడు అప్పటికే అందించిన కృపయు సమాధానమునకు వారి హృదయములు పూర్తిగా తెరువుడి అని బతిమాలుకొనుటలో పౌలు వారికొరకున్న తన ప్రేమను విస్తరింపజేసెను.

క్రీస్తును అనుసరించువాడే కేవలము ఒక క్రైస్తవుడు. ఏదేమైనా, ఒకడు ఎప్పుడైతే నిజముగా క్రీస్తును అనుసరించునో, పౌలు ఏమని వర్ణించెనో ఆలాగు అగును: క్రీస్తు శరీరంలో ఉన్నవాడు, దైవిక పరిధిలో ఉన్నవాడు, మరియు క్రీస్తు యొక్క ఆశీర్వాదములు పొందుకొనేవాడు. EC

## ఇతరుల కొరకు ప్రార్థించుట (1:2, 3)

అతడు, సిల్వానును, మరియు తిమోతి వారికొరకు ప్రార్థించుచున్నామని పౌలు థెస్సలొనీకయులకు జ్ఞాపకముచేసెను. ఒకరు మరొకరి కొరకు మనము ఎలా ప్రార్థించాలో అతడు ఉదాహరించెను.

*ఐక్య హృదయముల నుండి అధిరోహించు ప్రార్థన.* బహువచనమైన “మేము” అనునది ప్రార్థించుచున్న ముగ్గురు మనుష్యులందరినీ సూచిస్తుంది. ఆ ముగ్గురు పురుషులు ఒకని వలె ప్రార్థించుచున్నారు. ఒకవేళ వారు కలిసి ప్రార్థనలో నిమగ్నమయిన ప్రతీ సారి ఈ క్రొత్త వారిని వారు పేర్కొనియుండవచ్చు. ఐకమత్యము గలిగిన ప్రార్థన ఎంత శక్తి కలది!

*వివరములలో ప్రత్యేకముగా ఉన్న ప్రార్థన.* వారు దేనికొరకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నారో వాటిని గూర్చి ప్రత్యేక వివరణ ఇయ్యబడినది - విశ్వాసముతోకూడిన వారి పని, ప్రేమతోకూడిన ప్రయాసము, మరియు నిరీక్షణతోకూడిన ఓర్పు. తాను మార్చినవారిలో కనబడే క్రైస్తవ లక్షణములు చూచుటకు ఒక బోధకుని అది ప్రోత్సహిస్తుంది.

*సమూహమును ఆవరించిన ప్రార్థన.* ప్రార్థన అనేది వారిలో ఒకరికి లేదా ఇద్దరి కొరకు కాదు, వారందరికొరకు చేయబడినది. దేవుని దృష్టిలో ప్రతీ ఒక్కరూ అమూల్యమైనవారే.

*ఎడతెగక చేసిన ప్రార్థన.* వారు వారికొరకు ఎడతెగక ప్రార్థించిరి. ఒక సందర్భములో ఒకసారి మాత్రమే వారు ప్రార్థించలేదు, కానీ వారు వారికొరకు పదేపదే ప్రార్థించిరి. తను బోధించినది పౌలు అవలంబిస్తున్నాడు, “యెడతెగక” ప్రార్థన చేయుడి అని తరువాత అతడు థెస్సలొనీకయులను ప్రేరేపించెను (5:16-18). అదే హెబ్రీ పదము, ἀδιαλείπτως (*adialeiptōs*), రెండు స్థలములలో ఉపయోగించబడెను.

ఒకరికొకరు ఎలా ప్రార్థించాలి అను దానిపై పౌలు యొక్క వాక్యము అద్భుతమైన మార్గదర్శకత్వమును అందించినది. ఖచ్చితముగా మనము ఒకరికొకరు ఎక్కువగా ప్రార్థించాలి! మనము మన సహోదరుల నిమిత్తము ప్రార్థించునప్పుడు మా వలన సాధ్యమైనంతవరకు ప్రార్థించుచున్నామని మీరు చెప్పలేరా? EC

## నీ సహోదరులను ప్రోత్సహించుట (1:2, 3)

ఇతర విషయాలతో పాటు, ప్రోత్సహించమని పౌలు థెస్సలొనీకయులకు వ్రాసెను. అతడు వారిని ఎలా ప్రోత్సహించెను? మన సహోదరులను పైకెత్తే అదే పదము మనకున్నదా?

*వారికొరకు ప్రార్థించుట ద్వారా.* అతడు వారికొరకు ప్రార్థిస్తున్నాను అని చెప్పుట ద్వారా అతడు మొదలుపెట్టెను. మనము వారికొరకు నిజముగా ప్రార్థిస్తున్నాము అని సహోదరులు తెలుసుకొనినప్పుడు, వారు పైకెత్తబడును మరియు దీవించబడును.

*వారిని మెచ్చుకొనుట ద్వారా.* క్రైస్తవ జీవితము జీవించుటలోని వారి

నమ్మకత్వమును అతడు మెచ్చుకొనెను. వారి నమ్మకత్వమును గూర్చి మనకు తెలుసు అని సహోదరులు తెలుసుకొనినప్పుడు, వారు ఆత్మీయముగా పైకెత్తబడును.

*వారికి జ్ఞాపకము చేయుట ద్వారా.* దేవుడు వారిని ఎన్నుకొనెనని అతడు రూఢీ పరచెను. దేవుని చేత ఎన్నుకొనబడినవారితోపాటు మనము ఉన్నామని జ్ఞాపకము చేయబడుట అనునది మన విశ్వాసమునకు ఎల్లప్పుడూ ఒక ప్రోత్సాహము. క్రీస్తులోకి వచ్చువారినందరినీ రక్షించుటకు దేవుడు ఎన్నుకొనును (ఎఫెసీ. 1:3, 4), మరియు తన సువార్త ద్వారా తాను ఎన్నుకొనిన వారిలో ఉండుటకు అతడు మనలను పిలచును.

అతడు లేదా ఆమె ఎదుర్కొనే ప్రతీ ఇతర క్రైస్తవునికి ప్రబోధనపు మాట ఇచ్చుట ద్వారా, ప్రతీ క్రైస్తవుడు ప్రోత్సహ వ్యాపారములో ఉండవలెను. EC

## థెస్సలొనీకయుల కొరకు కృతజ్ఞత కలిగియుండుట (1:1-3)

పౌలు తన పాఠకులకు సానుకూల వైఖరిని కనుపరచెను. సందర్భముగా మాత్రము కాదు, కానీ "ఎల్లప్పుడూ" అతడు తన "ప్రార్థనలలో," "దేవునికి కృతజ్ఞతలు" చెల్లించెను. అతడు వారికొరకు ఎందుకు కృతజ్ఞతలు చెల్లించెను?

*"విశ్వాసముతో కూడిన వారి పని"* గూర్చి పౌలు *కృతజ్ఞుడైయుండెను.* విశ్వాసము నిష్క్రియాత్మకమైనది కాదు. నిజమైన విశ్వాసము ఎప్పుడూ క్రియను లేదా క్రియలను ఉత్పత్తి చేస్తుంది. "నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనపరతును," అని యాకోబు వ్రాసెను (యాకోబు 2:18).

*"ప్రేమతో కూడిన ప్రయాసమును"* గూర్చి పౌలు *కృతజ్ఞుడైయుండెను.* 3వ వచనములో ప్రేమ అను పదమునకు గ్రీకు పదము *అగాపే.* క్రొత్తనిబంధనలో క్రీస్తు యొక్క ప్రేమను వివరించుటకు ఈ పదము సాధారణముగా ఉపయోగించబడినది. ఈ రకమైన ప్రేమను అనుకరించాలని మనము చెప్పబడినాము (ఎఫెసీ. 5:2 చూడండి). థెస్సలొనీకయులు క్రీస్తు ప్రేమను అనుకరించారు, మరియు ఇప్పుడు దానికొరకు పౌలు వారిని మెచ్చుకొనెను.

పౌలు *వారి "నిరీక్షణతో కూడిన ఓర్పును" బట్టి కృతజ్ఞత కలిగి యున్నాడు.* వారు యువ క్రైస్తవులు మరియు పీడించబడుచున్న వారు అయినప్పటికీ వారి ఓర్పు వారి నిరీక్షణకు ప్రేరణగా ఉంది. వారు శాశ్వత మహిమను పొందుకొనవలెనను దాని వైపు వారి యొక్క దృష్టిని ఉంచిరి (రోమా. 8:18-39 చూడండి). ఈ నిరీక్షణ ఎన్నడునూ నిరాశపరచని "మన ప్రభువైన యేసు క్రీస్తులో" ఉంచబడెను.

తనద్వారా మారిన వారి పట్ల పౌలు యొక్క ఈ కృతజ్ఞత అంతయు తరచుగా కలిసి కనిపించే "విశ్వాసము," "ప్రేమ," మరియు "నిరీక్షణ," అను మూడు ప్రధానమైన క్రైస్తవ దాతృత్వములు వారిలో నిర్మించుటకు (1 థెస్స. 5:8; 1 కొరింథీ. 13:13; కొలస్సి. 1:3-5 చూడండి). ఈ సహోదరుల మంచి ఉదాహరణను గూర్చి పౌలు దేవునికి తన ప్రగాఢ కృతజ్ఞతను తెలిపాడు. వారి పనులు పౌలును ప్రోత్సహించాయి.

మనము, కూడా, తోటి మంచి క్రైస్తవుల యొక్క ఉదాహరణల ద్వారా ప్రోత్సహించబడాలి.

ఒక ప్రోత్సాహకరమైన *"విశ్వాసముతో కూడిన పని"* - ఒక చిన్న పట్టణములో నిర్విరామముగా సందర్శించుటకు, ప్రోత్సహించుటకు, మరియు పనిచేయుట, గద్దించుటకు పనిచేయుట. ఆయన పనులు తన విశ్వాసమును చూపించాయి.

ఒక ప్రోత్సాహకరమైన *"ప్రేమతో కూడిన ప్రయాసము"* - ఎనభై సంవత్సరముల వయస్సు గల ఒక జంట మరియు యాభై సంవత్సరముల కంటే ఎక్కువ సంవత్సరములు దౌత్య రంగములో ఉంటూ మరియు పనిని కొనసాగించడము. ఇటువంటి నిబద్ధత నిజానికి ఒక "ప్రేమతో కూడిన ప్రయాసము"గా ఉంది.

ఒక ప్రోత్సాహకరమైన *"నిరీక్షణతో కూడిన ఓర్పు"* - మధ్య టేనస్సీలో నివసించే ఒక వృద్ధురాలు, ఆఫ్రికా నుండి గ్రేడ్స్ బైబిలు దూరవిద్యా కోర్సుచేస్తూ మరియు సమాజములో ప్రజలతో బైబిలు అధ్యయనము చేస్తూ మరియు అవిరామంగా సువార్త బోధించుటకు ఆఫ్రికాకు ప్రయాణమై వెళ్లుట. ఆమె కొరకు మరియు ఇతరుల కొరకు తన యొక్క "నిరీక్షణతో కూడిన ఓర్పును" బట్టి ఆమె ఈ విషయాలు చేయగలదు.

ఇలాంటి వ్యక్తులు స్ఫూర్తినిస్తారు, కాని వారి పనుల ద్వారా క్రీస్తుతో వారి నడకను కనపరచువారు మాత్రము కాదు. మంచి ఉదాహరణలు అనేక సమాజాలలో కనిపిస్తాయి. మనము, పౌలువలె, తమ విశ్వాసము, ప్రేమ, మరియు నిరీక్షణను కనుపరచు నమ్మకమైన సేవకులను గూర్చి కృతజ్ఞత తెలియజేయాలి. EE

## దేవునికి కృతజ్ఞత (1:1-5)

దేవునితో మనకున్న సంబంధము మన మతము లేదా మన జీవితముల యొక్క మూలము. మనలను పూర్తిగా తెలుసుకొనుటకు మరియు మనకి అవసరమైనదేదో మనకిచ్చుటకు దేవునికి మాత్రమే జ్ఞానము, శక్తి, మరియు ప్రేమ కలదు. ఆయన పద్ధతిలో దేవునికి స్పందించుట అనునది మనకు మంచిది మరియు ఆయనతో, ఇతరులతో మనకున్న బంధములకు మంచిది.

1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక యొక్క మొదటి భాగము పౌలు, సిల్వాను, మరియు తిమోతికి థెస్సలొనీక సంఘముతో ఉన్న భూత వర్తమాన బంధములను గూర్చి మరియు యేసులో దేవునితో ఉన్న వారి సంబంధమును గూర్చి వ్యవహరిస్తుంది. మొదటి మూడు అధ్యాయములు అన్నీ వార్తలను కలిగియుంటుంది మరియు ఆజ్ఞలు లేవు లేదా సిద్ధాంత వివరణలు లేవు. ఏమి జరిగినదో మరియు ఏమి జరుగుతున్నదో వాటిని గూర్చి మాత్రమే ఈ అధ్యాయములు సమగ్రంగా వివరిస్తున్నాయి. వారు "కేవలం" పాల్గొన్న వారియొక్క సంబంధములను గూర్చిన మంచి వార్తను మాట్లాడుతున్నారు.

ఇతర వ్యక్తిగత పత్రికల మాదిరిగా, రచయిత మరియు గ్రహీతకు మధ్య ఉన్న సంబంధము యొక్క పునాదిగా పనిచేసిన సంఘటనల మీద 1 థెస్సలొనీకయులకు

వ్రాసిన పత్రిక దృష్టి పెడుతుంది. ఈ లేఖకు మరియు క్రొత్తనిబంధన బయటనున్న వాటి మధ్య వ్యత్యాసము ఏమనగా ఇది దేవునిచే ప్రేరేపింపబడినది గనుక ఇది ఖచ్చితముగా నిజమైనది. దేవుడు ఇష్టపడే బంధాలను అభివృద్ధి చేసుకొనుటలో మన ప్రవర్తనకు ఒక నమూనాగా కూడా ఇది పనిచేస్తుంది. ఈ సంఘటనలు నిజముగా సంభవించినవి, ఈ లేఖను దేవుడు ప్రేరేపించి మరియు భద్రపరచెను ఎందుకనగా ఈ సత్యములు మనము తెలుసుకొనవలెనని ఆయన కోరెను మరియు మన జీవితాలను అవి ఆశీర్వదింపనియ్యుడి!

ఇది, అప్పుడు, ఉద్దేశముతో కూడిన వార్త అవుతుంది. మన క్రైస్తవ జీవితాలలో ఒక వ్యత్యాసమును కలిగించేది ఈ వార్త. యేసు యొక్క గొప్ప శిష్యులనుగా మనలను చేసేది ఈ వార్త. మనలను పునరుద్ధరించేది ఈ వార్త. గొప్ప జీవితాలను ఎలా కలిగియుండాలి అనుదాని గూర్చి ఈ వార్తనుండి మనము ఏమి నేర్చుకొనగలము?

*దేవుని గుర్తించు* (1:1). దేవుడు ఎప్పుడు మనలను తన సృష్టిగా గుర్తించెను. మనము క్రమముగా ఆయనను మన సృష్టికర్తగా గుర్తించవలెను. దేవుని గూర్చి స్థిరమైన అవగాహన కలిగియుండుట అనేది మనకు ఎంత ప్రాముఖ్యమైనది - తన ఉనికిని గూర్చిన అవగాహన, ఆయన స్వభావము, మనలను గూర్చిన ఆయన ఆలోచనలు, మరియు తనకొరకున్న మన స్పందనలను గూర్చిన ఆయన కోరికలు!

క్రొత్తనిబంధన పత్రికల యొక్క ఆరంభములు క్రైస్తవులు చదివినప్పుడు, అవన్నీ ఒకే విధముగా శబ్దిస్తున్నాయని మనము అనుకొనవచ్చు. పదములు సుపరిచితమైనవని మరియు అవి తేలికగా అర్థమవుతాయని అనుకొంటూ మనము తరచు మొదటి కొన్ని వచనములను చదువుతాము. వాటిని వివరముగా అధ్యయనము చేయుటలో మరియు వాటిని ధ్యానించుటలోని గొప్ప విలువను మనము చూడలేము.

బైబిలు దేవుని యొక్క వ్రాతపూర్వకమైన దర్శనమని మనము జ్ఞాపకము చేసుకొనవలెను. ఇక్కడ మాత్రమే దేవుడు కోరుకొంటున్న ప్రత్యక్షమైన మెళుకువలను మనము పొందుకొనగలము. ఇక్కడ మాత్రమే మన జీవితములకు ఖచ్చితమైన మార్గదర్శకమును కనుగొనగలము. ఈ కారణము వలన, 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికను సుపరిచితమైన ఆరంభముతో ఉన్న ఇంకొక పాత పత్రిక అనుకొనుటకు బదులుగా, క్రైస్తవులు ఏమి తెలుసుకొనవలెనని నిజముగా దేవుడు కోరుకొంటున్నాడో అనునది తెలుసుకొనుటకు ఒక అవకాశముగా దానిని మనము చూడవలెను. ఈ మాటలు వ్రాయబడినది ఎందుకనగా వాటిని చెప్పుటకు దేవుడు కోరెను మరియు ఎందుకనగా ఈ సందర్భమునకు అవి మంచివని దేవుడు ఎరిగియున్నాడు. థెస్సలొనీకయులతో మరియు మనతో - ఇది దేవుడు మాట్లాడుతున్నాడు!

క్రైస్తవ రచయితలకు మరియు చదువరులకు, “తండ్రియైన దేవునియందును మరియు ప్రభువైన యేసుక్రీస్తు” (1:1) అను వాక్యము మన జీవితములన్ని

ఆయనమీద ఆధారపడియున్నవని గుర్తు చేస్తుంది, "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము" (అపొ. 17:28). మనతో ఉన్న, మన ప్రక్కనున్న, మరియు మనలోనున్న దేవుని యొక్క సత్యముతో క్రైస్తవుడు జీవించగలడు, మాట్లాడగలడు, మరియు పనిచేయగలడు! దేవుని మరియు యేసు యొక్క నిరంతర అవగాహన మనకు దైవిక జీవితములు జీవించుటకు ప్రతిదిన ప్రోత్సాహమును మరియు ప్రేరణను ఇస్తుంది. "నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే" (ఫిలిప్పీ. 1:21) మరియు "ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" (గలతీ. 2:20) అని చెప్పుటలో పౌలు దీనిని వ్యక్తపరచెను.

ఎలా మేము రోజులో ప్రతీ గంట ఆయన సన్నిధిలో ఉంటూ, దేవునితో జీవించే ఈ శక్తిని అభివృద్ధి చేసుకొనగలము? క్రీస్తులో ఉన్న సహోదరి సహోదరుల మధ్య దీనిని మేము ఎలా ప్రోత్సహించగలము? ఇతర దేవుళ్లను ప్రక్కన పెట్టుట ద్వారా (1:9, 10), దేవుని గూర్చిన వర్తమాన వాక్యమును అంగీకరించుట ద్వారా (2:13), క్రీస్తును అనుసరించేవారిని పోలి నడుచుకొనుట ద్వారా (2:14), మరియు వారి పనికి ప్రేరణగా ప్రేమను, నిరీక్షణను, విశ్వాసమును కేంద్రీకరించుట ద్వారా (1:2, 3) థెస్సలొనీకయులు దానిని చేసిరి.

తన ప్రజల కొరకు దేవుడు ఏమని కోరుకొంటున్నాడు? సహోదరుల పట్ల "కృపను . . . మరియు సమాధానము" వ్యక్తపరచుట అనునది పౌలు యొక్క మొదటి ఆలోచన. ఆయన ఏమిటో మరియు దేవుడు వారినిగూర్చి ఏమి ఆలోచిస్తున్నాడో థెస్సలొనీకయులను తెలుసుకోనియ్యుడి అనునది రచయిత మనస్సులో ఉన్న ఆధిపత్యము చేసే ఆలోచన. యువ క్రైస్తవులు దేవుని యొక్క ఇష్టమును మరియు ఓదార్పును కలిగియుండాలని పౌలు కోరెను. ఇతర చాలా ఆశీర్వాదములు పొందుకొనవలెనని థెస్సలొనీకయులు కోరియుండవచ్చు లేదా అవసరపడియుండవచ్చు, కానీ ఈ రెండూ చాలా గొప్పవై యుండవచ్చు.

క్రైస్తవులు ఒకరికొకరు ఎలా సహాయము చేసుకుంటారో అనుదాని యొక్క ఉదాహరణ పుస్తకము యొక్క మొదటి వచనము మనకు అందిస్తుంది. పౌలు ప్రోత్సాహము యొక్క లేఖను వ్రాసెను. ఆ విధమైన ఉదాహరణను అనుసరించుటలోని మరియు వారి బోధకుల యొక్క అనుచరలగుటలోని విలువను థెస్సలొనీకయులు గుర్తించిరి (1:6). మీరు ఒక తోటి క్రైస్తవుని ప్రోత్సహించగలుగుటకు ముందు ఎంతకాలము మీరు క్రైస్తవులుగా ఉండవలెను? ఇది క్రొత్త క్రైస్తవులు కూడా చేయగలిగినదే.

ఒక బైబిలు తరగతి పిల్లలు వారి తల్లిదండ్రుల దైవిక ప్రోత్సాహ గమనికలు వ్రాయగలరు. వారి సమూహములో వారు అభినందించబడినారు అని చూపుటకు పెద్దవారు చిన్నవారికి ఉన్న తమ వందనమును వాక్కులలో ఉంచవచ్చు. వారి సమూహములో వారి మంచి పనులు ఇంకను మర్చిపోలేదు కానీ ఇప్పటికీ కొనియాడబడుతునే వున్నాయి అని బయటకు వెళ్ళిపోయిన సభ్యులను

దృఢపరచుటకు వారికీ గమనికలు పంపవచ్చును. వారికొరకు ఉన్న దేవుని ఇష్టమును మరియు సంరక్షణను వ్యక్తపరుస్తూ ఇతర రాష్ట్రాలలో లేదా దేశాలలో ఉన్న సహోదరులకు మరియు సహోదరీలకు క్రైస్తవులు వ్రాయవచ్చును.

ఒక జీవితకాల మంచి అన్వయమును దీనివలె సుపరిచితమైన వచనములో కనుగొనగలము. మనము చదువులాగున, అర్థము చేసుకొనులాగున, మరియు దానిని చేయులాగున, దేవుడు ఆ విధముగా దానిని నిర్మాణము చేసెను!

*దేవునికి కృతజ్ఞతలు చెల్లించుడి* (1:2, 3). కృతజ్ఞులుగా ఉండుట అనునది క్రైస్తవునిగా ఉండుట అనుదానిలో భాగము. పౌలు, సిల్వాను, మరియు తిమోతి కృతజ్ఞత కలిగిన బోధకులు. దేవునికి ఉన్న వారి ప్రార్థనలలో వారు క్రమం తప్పకుండా కృతజ్ఞతను వ్యక్తము చేసేవారు: "మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు, మీ అందరి నిమిత్తము ఎల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము" (1:2, 3). ఒక బోధకుని జీవితములో ఒక ప్రాముఖ్యమైన భాగముగా దీనిని వారు గుర్తించారు, కానీ ఇది కేవలము బోధకులకు మరియు ప్రసంగీకులకేనా? ఈ విలువైన పాఠం మనందరికొరకు! "సమస్తమునుగూర్చి ఎల్లప్పుడూ కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట" (ఎఫెసీ. 5:20) అనునది క్రైస్తవుడు చెప్పబడినాడు. "ధన్యవాదాలు" అను పదము సాధారణముగా పిల్లలు ఉపయోగించుటకు నేర్పించబడినారు. "ధన్యవాదాలు" అని చెప్పుట క్రైస్తవులు తెలుసుకొన అవసరమైయున్నది, ఎందుకనగా అది ఒక మర్యాద వ్యక్తీకరణ అని కాదు (అది మర్యాదే), కానీ అది దైవిక వ్యక్తీకరణ అయినందున.

కృతజ్ఞతలు చెల్లించుట అనునది క్రొత్తనిబంధనలో సుపరిచితమైన ఆలోచన. మన ప్రార్థనలలో అది సుపరిచితమైన భాగమేనా? మన జీవితాలలో, మన కుటుంబాలలో, మరియు మన సంఘములలో కృతజ్ఞతలు చెల్లించుటకు కారణముల కొరకు మనము చూస్తామా? ఏది మంచిది అని అలోచించి అప్పుడు దేవునికి "కృతజ్ఞతలు" చెప్పుట మన అలవాటా? ఏదైనా చెడుగా జరిగేటప్పుడు మనము ఆయన సహాయమును కోరినట్టు, కేవలము అంతా మంచిగా వెళుతున్నప్పుడు మన కృతజ్ఞతను వ్యక్తపరచుటకు ఆతురపడుతున్నమా? ఎల్లప్పుడూ దేవునికి కృతజ్ఞతలు చెల్లించే ప్రజలగా మనముందాము!

2వ వచనములో ఏమి జరుగుచున్నది? పౌలు, సిల్వాను, మరియు తిమోతి కృతజ్ఞతా ప్రార్థనలు చేయుచున్నారా? కాదు, వారు ఎవరికి కృతజ్ఞులై యున్నారో వారికి కుడా కృతజ్ఞతలు తెలుపుచున్నారు. కృతజ్ఞతా ప్రార్థనలు దేవునిచే రూపించబడెను, ఆయనకు మన కృతజ్ఞతను వ్యక్తపరిచే ఒక మార్గముగా మాత్రమే గాక, ఒకనితో ఒకరు మన సంబంధములను అభివృద్ధిపరచుకొనుటకు ఒక మార్గముగా రూపించెను. మనము మన సహోదరులను గూర్చి ప్రార్థించిన తరువాత, దానిని గూర్చి వారికి తెలియజేయాలి. సమస్యలలో ఉన్నవారికి, నిరుత్సాహితులకు, బలహీన ఆత్మలకు ఎంత సహాయమును ఇవ్వవలెనో సహోదరులు వారితో క్రమము తప్పకుండా "నేను నీ

గూర్చి అనుదినము ప్రార్థిస్తున్నాను"! అని చెప్తే, "నా ఆత్మను గూర్చి ఎవ్వరూ పట్టించుకోరు," అని వారు ఖచ్చితముగా ఎప్పుడూ చెప్పరు.

*దైవిక జీవితాలను ప్రశంసించుట* (1:2, 3). కృతజ్ఞత అనునది నిజమైనదై యుండవలెను. మనము కృతజ్ఞత కలిగియున్నప్పుడు, మనము ఆజ్ఞను మాత్రమే పాటిస్తున్నామా లేదా కృతజ్ఞత కలిగియుండవలసిన మంచి క్రియలను నిజముగా గుర్తు చేసుకొనుచున్నమా? తాను ప్రార్థించుటకు ప్రేరేపించిన దానిగూర్చి పౌలు ఇక్కడ వివరించిన విధముగా థెస్సలొనీకయుల వలె "విశ్వాసముతోకూడిన పని, ప్రేమతోకూడిన ప్రయాసను, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతోకూడిన ఓర్పు" ను ఆలోచించెను (1:2, 3). మంచి క్రియలు మరియు ఈ క్రైస్తవుల వైఖరిని గూర్చి ఆయన ఆలోచించి మరియు అప్పుడు అతడు ప్రార్థించినప్పుడు వారినిగూర్చి దేవునితో మాట్లాడెను. క్రైస్తవులమైన మనము, మన "ఆలోచనా" జీవితాలు మన ప్రార్థనా జీవితములను ప్రభావితము చేస్తుంది. మన ప్రార్థనలను మెరుగు పరచుకొనుటకు, మన ఆలోచనల మీద మనము దృష్టిని పెట్టాలి.

భక్తిహీనమైన వాటిని, ప్రమాదకరమైన వాటిని లేదా అక్రమమైన వాటిని నివారించి మరియు ఏది నిజమైనదో అది చేయుట ద్వారా మనము సాధారణముగా మన ప్రవర్తనను శిక్షణ చేయుటకు ప్రయత్నిస్తుండగా, కొన్నిసార్లు మన మనస్సుకు శిక్షణ ఇచ్చుటకు మనమంత ఆలోచించము. "మానసిక నియంత్రణ" - ఇతరుల ద్వారా కాదు, కానీ దేవుని యొక్క సూచనల ప్రకారము మన ద్వారానే అనునది బైబిల్ ఆలోచన. ఒకదాని మీద "ధ్యానించు" లేదా "నీ మనస్సు దానిమీద ఉండనియ్యి" అని చెప్పినప్పుడు, మన ఆలోచనలు మరియు వైఖరిని మెరుగు చేయుటకు మన మనస్సుకు శిక్షణ లేదా క్రమశిక్షణ ఇచ్చుటకు మనము ప్రోత్సహించబడతాము.

మనకు ఏ విధమైన ఆలోచనలు ఉండవలెనని దేవుడు కోరుకొంటున్నాడు? "యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు" ధన్యుడు అని కీర్తనాకారుడు చెప్పుచున్నాడు (కీర్తనలు 1:2). ". . . యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి, అని పౌలు చెప్పెను (ఫిలిప్పీ. 4:8). మన తోటి క్రైస్తవుల జీవితాలలో ఏది మంచిదో దానికొరకు మనము చూడవలెను, దానిని గూర్చి ఆలోచింపవలెను, దానిగూర్చి ప్రార్థింపవలెను, మరియు ఆ ఆలోచనలను ఇతరులతో పంచుకొనవలెను. మనకు మరియు మనము ఎవరి జీవితాలను తాకుతామో వారికి ఇది సహాయపడుతుందని దేవుడు చెప్పుచున్నాడు.

*దేవునితో ఉన్న మీ సంబంధముపై ధ్యానించుడి* (1:4, 5). దేవుడు మనగూర్చి ఏమి అనుకొంటున్నాడు? దీనిని మనము ఎలా కనుగొనగలము? 4వ వచనము చదువుడి: "దేవునివలన ప్రేమింపబడిన సహోదరులారా, నిన్ను గూర్చిన ఆయన ఏర్పాటు, తెలియును." థెస్సలొనీక సంఘములో ఉన్నవారిని గూర్చిన రెండు దేవుని

యొక్క ఆలోచనలను ఈ వచనము మనకిస్తుంది: దేవుడు వారిని ప్రేమించెను, మరియు దేవుడు వారిని ఏర్పరచుకొనెను. దేవుడు క్రైస్తవులను ప్రేమించెనని మరియు మనలను ఎన్నుకొనెనని మనము తెలుసుకొనవచ్చు. "ఆ మనుష్యుని ప్రేమించుట ప్రయాసమని నేను కనుగొంటిని" లేదా ఒకవేళ, "క్రైస్తవునిగా ఉండుటకు నేను ఆ వ్యక్తిని ఎన్నుకొనియుండలేదు," అని మనము కొన్నిసార్లు అనుకొంటూ ఉంటాము. కొరింథీ సంఘములో సహోదరుల మధ్య విబేధాలు వచ్చి మరియు ఒకే శరీరముగా వారు పనిచేయవలెనని ప్రోత్సహించబడి, వారు చెప్పబడినప్పుడు, ". . . దేవుడు అవయవములలో ప్రతిదానిని తన చిత్తప్రకారము శరీరములో నుంచెను" (1 కొరింథీ. 12:18). దేవుడు తన కుటుంబములో ఉంచిన వారిని బట్టి ఆయన సంతోషించును!

దేవుని సేవించుట అను ప్రయత్నములో మనము నిజముగా ఉన్నట్లయితే, ప్రజలపై ఆయన యొక్క దృష్టికోణంను మనము అంగీకరిస్తాము మరియు ఆయన దృక్పదమును అలవరుచుకొనుటకు ప్రయత్నిస్తాము. "నేను ఆ వ్యక్తిని ఎన్నుకోవాలనుకొనలేదు, దేవుడు చేసెను; మరియు ఉత్తమమైనది ఆయనకు తెలుసు. దేవుడు అతనిని ఎన్నుకొనెను అని నాకు తెలుసు కాబట్టి, నేను ఆ విధముగా అతనితో వ్యవహరించడానికి ప్రయత్నిస్తాను, అని మనము చెప్తాము." ఒక సహోదరునిగా వ్యవహరించబడుటకు ఒకడు అర్హుడు కాదు అని మనము భావించకూడదు; బదులుగా, "మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చెప్పుననే ఆయన మనలను రక్షించెను" (తీతుకు 3:5) అని మనము గుర్తించుకొనవలెను. మనము దానికి అర్హులు కానప్పుడు దేవుడు మనలను రక్షించెను అనునది జ్ఞాపకము చేసుకొనుట వలన వారు వ్యవహరించబడుటకు అర్హులే అని ఇతరులతో వ్యవహరించకుండా ఉండుటకు, కానీ దేవుడు వారితో కరుణతో వ్యవహరించునట్లు అది మనకు సహాయపడుతుంది.

*దేవుని యొక్క సందేశమునకు ప్రతిస్పందన* (1:4, 5). దేవుడు సందేశము ద్వారా మనతో మాట్లాడును. సందేశము ద్వారా తనను తాను ప్రత్యక్షపరచుకొనెను. సందేశము ద్వారా తన రక్షణ యొక్క అవకాశమును ఇచ్చెను. సందేశము ద్వారా తన ప్రజల వలె మనలను నడిపించెను. మనము తన సందేశమునకు ఏ విధముగా స్పందించాలి?

5వ వచనములో దేవుని యొక్క సందేశమును గూర్చి రెండు ఆలోచనలు ఉన్నవి. మొదటిది ఏమనగా సువార్త "మాటతో" వచ్చినది. రెండవది ఏమనగా సువార్త "శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను" వచ్చినది. తన సువార్త ఏవిధముగా వ్యాప్తి చెందుటకు దేవుడు ఉద్దేశించెనో అనుదాని గూర్చి ఈ ఆలోచన యొక్క ప్రతీది చూపిస్తుంది.

సందేశము ప్రసంగించబడుతున్నప్పుడు సువార్త వ్యాప్తి చెందును అనునది మొదటి అభిప్రాయము. సువార్త యొక్క నిజమైన సందేశము ప్రజల జీవితాలను అందుకోవడం అనునదైతే, అప్పుడు దేవుని యొక్క సందేశము నిజమైన మరియు

ఖచ్చితమైన మాటలతో బోధింపవలెను. ఇతరుల మాటలమీద మరియు వారి జీవితాల మీద మనము ఆధారపడితే, ప్రజలు గ్రహించే సందేశములో అసంపూర్ణత కనబడుతుంది. సందేశము సంపూర్ణముగా ఉన్నదో లేదో అనునది మనము ఎప్పుడు చెప్పలేము. అందువలన, సువార్తను ప్రకటించుట అనునది అవసరమైయున్నది మరియు అవసరము. సువార్త అనునది దేవుని గూర్చిన మనుష్యుని యొక్క ఉద్దేశము కాదు, కానీ మనుష్యునికి ఉన్న దేవుని సందేశము. ఉపయోగించుకొనుటకు ఆత్మ తనకు "మాటలను" ఇచ్చెనని అందువలన "దేవుని ఆలోచనలను" మనము తెలుసుకొనవచ్చని పౌలు చెప్పెను (1 కోరింధీ. 2:11-13). థెస్సలొనీకయులు సందేశమును వినినప్పుడు, వారు "మనుష్యుల వాక్యమని ఎంచలేదు, కానీ అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని అంగీకరించితిరి . . ." (1 థెస్స. 2:13).

సువార్త "శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను" కూడా వచ్చినది. ఈ వివరణ ఈ విధమైన ప్రశ్నలకు దారితీస్తుంది, "శక్తి అనగానేమి, మరియు అది ఎలా కనుపరచబడును?"; "పరిశుద్ధాత్మ ఏమి చేస్తుంది?"; "'సంపూర్ణ నిశ్చయత' బోధకులకా లేదా వినేవారికా?" 5వ వచనము యొక్క ఆఖరి భాగము ఈ ప్రశ్నలకు సమాధానముగా విలువైన అంతర్దృష్టిని ఇస్తుంది. "మీయెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు" అనునది శక్తి, ఆత్మ, మరియు నిశ్చయత యొక్క ప్రదర్శన. ఈ అన్యమత ఆరాధికులు బోధకుల జీవితాలను చూచినప్పుడు, వారు సువార్తకు విధేయులగుటకు అవి సహాయపడినవి. పరిశుద్ధాత్మ ద్వారా చేయబడిన అసాధారణమైన శక్తి యొక్క అద్భుతాలను మాత్రమే ఇది కలిగియుండలేదు, కానీ దైవిక జీవితముల యొక్క ఆత్మీయ శక్తిని కూడా ఇది కలిగియుంది.

1993లో ప్రసంగీకుడైన బాబ్ అబ్నీ మరియు ఇతరులు అల్బానియా వెళ్ళినప్పుడు, ఒక యౌవనస్తునికి సువార్త సందేశమును బోధించుటకు అతనికి అవకాశము దొరికెను. క్రైస్తవుల సమూహముతో అధ్యయనము చేసిన తరువాత, "ఇతర మతముల కంటే నువ్వు వేరుగా ఉన్నావు" అని, ఆ యౌవనస్తుడు చెప్పెను. ఏమి వ్యత్యాసము అని బాబ్ అతనిని అడిగినప్పుడు, "మీరు ఒకని నొకరు ప్రేమింతురు" అని ఆ మనుష్యుడు జవాబిచ్చెను. క్రైస్తవుల జీవితములో నుండి అతడు ఒక శక్తివంతమైన సందేశమును గ్రహించెను. క్రైస్తవులందరికీ సువార్తలో భాగముగా ఈ ప్రేమ శక్తిని యేసు వాగ్దానము చేసెను: "మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను" (యోహాను 13:35). వాక్యమును బోధించిన ప్రతీసారి ఈ సందేశము యొక్క ప్రదర్శన కనపరచులాగున మనము నిర్ధారించుకొందుము!

*ముగింపు*. మన సహోదరీ సహోదరుల ఆత్మీయ సంక్షేమము కొరకు ఆందోళనను వ్యక్తము చేయుట, వారికొరకు కృతజ్ఞతతో ప్రార్థించుట, వారికొరకున్న మన ప్రార్థనల గూర్చి వారికి చెప్పుట, మరియు వారికొరకున్న దేవుని ప్రేమను పునరుద్దరించుట అనునది కృతజ్ఞత కలిగిన దేవుని యొక్క అనుచరులుగా ఉండుటలో

చేర్చబడియుంటుంది. ఈ విధమైనవి చేయుట మనకు మరియు ఇతరులకు దేవుడు ఎలాంటివాడు మరియు ఆయన ఎలా తన ప్రజలు ఎలా వ్యవహరించబడవలెనని ఆయన కోరుకొనెనో గుర్తుచేస్తాయి. మనము దేవుని అభినందించినప్పుడు, ఆయన యొక్క ఈ అభినందన ఇతరులకు సహాయకరముగా ఉండు మార్గముల కనుగొని వాటి ద్వారా మనము తెలిపెదము. ఈ ఆదిమ క్రైస్తవుల యొక్క మార్గమును మనము అనుసరించెదము! TP

## సువార్త ఎలా వస్తుంది? (1:2-5)

థెస్సలొనీకయులను గూర్చి పౌలు కృతజ్ఞత తెలుపుటకు మరియొక కారణము వారి పట్ల దేవుని యొక్క ఏర్పాటు. వారు సువార్తను అంగీకరించినప్పుడు ఈ ఎన్నిక జరిగింది. దేవుడు ఎన్నుకొన్నవారు ఏ దేశము లేక జాతి నుండి సువార్తను విని దానిని అంగీరించుటకు నిర్ణయించుకొన్న ప్రజలు. ఏర్పరచబడిన వారిలో ఉండుటకు మనము ఎంచుకొనెదము. "దేవుడు ఏర్పరచుకొను విధానములో ఏర్పరచుకొనబడాలి అనే మానవుని సమ్మతిపై . . . [దేవుడు] ఏర్పరచుకొనుట షరతులతో కూడినది" అని Raymond C. Kelcy చెప్పెను.[10]

థెస్సలొనీకయులు సువార్తను ఎలా అంగీకరించారో చూచుట దేవుడు తన యొక్క మహిమ కుటుంబములోనికి ఆత్మలను ఏవిధముగా మార్చి మరియు తీసుకొనివచ్చెనో అర్థము చేసుకొనుటకు మనకు సహాయపడుతుంది. సువార్త వారి యొద్దకు ఏవిధముగా వచ్చెను, మరియు మన యొద్దకు సువార్త ఏవిధముగా వచ్చెను?

*మాట ద్వారా సువార్త వచ్చెను.* థెస్సలొనీకయులను మార్చినది మాటల యొక్క శక్తి కాదు అయితే, ప్రజల యొక్క మనస్సులకు సువార్త చెప్పబడాలి మరియు అందజేయబడాలి. మాటల ద్వారా లేదా వ్రాతల ద్వారా అన్నీ సువార్త ప్రసంగములు మొదలగును.

*అది శక్తి ద్వారా వచ్చినది.* మన ప్రసంగము యొక్క మాటలు కేవలము ప్రారంభముగా ఉన్నాయి, ముగింపు కాదు. దేవుడు తన మాటను ఎలా ఉపయోగించునో మానవ మనస్సు గ్రహింపలేదు. తన శక్తిని ఉపయోగిస్తూ, తన మాట ద్వారా దేవుడు పనిచేయును మరియు మనము ఏ విధముగా ఉండవలెనని అతడు కోరుకొనునో ఆలాగు మనలను మలుచును. దానిని మనము వివరించలేనప్పటికీ, దానిని మనము ఆనందించవచ్చు.

*అది పరిశుద్ధాత్మ ద్వారా వచ్చినది.* దేవుని వాక్యము అనునది ఆత్మ ఖడ్గము (ఎఫెసీ. 6:17). పౌలు, ఆత్మచే నడిపించబడి, సత్య వాక్యమును తీసుకొనివచ్చెను, మరియు అతడు మాట్లాడిన వాక్యము దేవుని ఉద్దేశములు నెరవేర్చుటకు ఆత్మ ద్వారా శక్తి ఇయ్యబడినది.

*అది సంపూర్ణ నిశ్చయతతో వచ్చినది.* అందరికొరకున్న దేవుని యొక్క ప్రేమ,

ప్రతీ మనుష్యుని కొరకున్న క్రీస్తు యొక్క మరణము, మరియు సువార్తకు విధేయులైనవారందరూ రక్షింపబడును అను సాధ్యతను గూర్చి అది సంపూర్ణ భరోసాను తెచ్చినది. ఇంకా, దేవుని యొక్క కార్యము జరిగినదని పౌలు, సిల్వాను, మరియు తిమోతి నమ్మకముతో నిండిపోయెను.

థెస్సలొనీకయులు ప్రసంగమును విని, దానిని వారి ఆత్మలలోనికి స్వీకరించిరి, మరియు పూర్తిగా వారు సువార్తకు విధేయులగుటకు వారిని నడిపించుటకు పరిశుద్ధాత్మ ఆ మాటలను తన సాధనముగా ఉపయోగించుకొనెను. సువార్త వారియొద్దకు ఈ విధముగా వచ్చినది; ఈ రోజు అదే విధముగా మనదగ్గరకు వస్తుంది. EC

## వారి ఏర్పాటును గూర్చిన నిశ్చయత (1:4-8)

4వ వచనములో, దేవుడు థెస్సలొనీక సహోదరులలో "ఏర్పాటును" (NASB) లేదా "ఎన్నికను" (KJV) చేసెనని పౌలు వక్కాణించెను. దేవుని యొక్క ప్రేమలో ఉండుటకు ఏర్పాటు చేయబడుట అనునది నిజమైన ఆశీర్వాదము.

థెస్సలొనీకయులు *"దేవునివలన ప్రేమింపబడినవారు"* (వచనములు 4, 5). ఒక భావములో, దేవుడు అందరినీ ప్రేమించును (యోహాను 3:16), కానీ ప్రత్యేక భావములో క్రైస్తవులు మాత్రమే తన ప్రేమ యొక్క బహుమానమును అంగీకరించి మరియు తనతో సంధిని కుదుర్చుకున్న వారు ప్రేమింపబడినవారు. "దేవుని ప్రేమలో నిలుచునట్లు [మిమ్మును మీరు] కాచుకొని యుండుటకు" అనుచరులు తనను అనుసరించవలెను (యూదా 21).

దేవుని ప్రేమలో ఉండుటకు ఎన్నుకొనబడుట అనునది రెండు విషయముల మీద ఆధారపడియుంటుంది. మొదటిగా, అది దేవుని క్రియపై ఆధారపడియుంటుంది. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన . . . ఇచ్చెను" అని యోహాను 3:16 చెప్పుచున్నది. రెండవదిగా, విశ్వాసము మరియు విధేయత ద్వారా దేవుని బహుమానమును మనము అంగీకరించే దానిపై ఆధారపడియుంటుంది. "తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను," అని హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క రచయిత వ్రాస్తున్నాడు (హెబ్రీ. 5:9). రక్షణకు ఒక సమూహమును మరియు విధ్వంసమునకు ఒక సమూహమును దేవుడు ఏర్పరచుకొనెను. మనము ఆయనను నమ్మి మరియు విధేయత చూపుట ద్వారా మనము రక్షణను ఎన్నుకొనవచ్చు, లేదా తన కుమారుని నిరాకరించుట ద్వారా విధ్వంసమును ఎన్నుకొనవచ్చు (యోహాను 12:48).

థెస్సలొనీకయులు విధేయులైరి, వారిని గూర్చిన పౌలు యొక్క వివరణలో అది కనబడుతుంది (1 థెస్స. 2:13 చూడండి). "మీరు మమ్మును మరియు ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి," అని అతడు వ్రాసెను (6వ వచనము). క్రీస్తును అనుసరించుటకు పౌలు ఆధారపడెను, మరియు ఇతరులు తనను పోలి

నడుచుకొనవలెనని అతడు కోరుకొంటున్నాడు (1 కొరింథీ. 11:1). అందువలన, "కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి," అని చెప్పినప్పుడు (7, 8వ వచనములు), వారి విధేయతకు మరియు వారిని పోలి అనుసరించుటకు ఇతరులను ప్రోత్సహించినందున అతడు వారిని మెచ్చుకొంటున్నాడు.

క్రైస్తవులు ఈ దినము *"దేవుని వలన ప్రేమింపబడినారు."* థెస్సలొనీకయులు విధేయులైనందున, పౌలు వారియొక్క ఏర్పాటును గూర్చి నిశ్చయత కలిగియుండెను. అలాగే, వారు విధేయత కలిగిన జీవితాలు జీవించినప్పుడు ఈ దిన క్రైస్తవుల యొక్క ఏర్పాటును గూర్చి మనము నిశ్చయత కలిగియుండవచ్చు. థెస్సలొనీకయుల ఏర్పాటును గూర్చి పౌలు నిశ్చయత కలిగియుండెను, మరియు మన ఏర్పాటును గూర్చి మనము నిశ్చయత కలిగి యుండవలెను. EE

## జ్ఞాపకము చేసుకొనుటకు ఒక ఉదాహరణ (1:6-8)

సువార్తను స్వీకరించిన తరువాత వెంటనే థెస్సలొనీకయులు హింసించబడినారు. ఏదేమైనా, వారు హింసించబడుతున్నప్పటికి వారు ఆనందించిరి ఎందుకనగా నిత్య జీవమునకు వారసులు అవుతున్నారని వారెరిగియున్నారు. వారి యొక్క దృఢ విశ్వాసమును గూర్చిన వార్త ఆ ప్రాంతమంతా వ్యాపించినది, మరియు వారు మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైరి. వారు సంతోషముతో సువార్తను స్వీకరించిరి, మరియు దానిని స్వీకరించిన తరువాత వారి కష్టములలో కూడా వారు నమ్మకముగా ఉండిరి.

పందెములో ఎలా నిష్ణాతుడవ్వాలో ఒక వ్యక్తి మంచి మాదిరిగా ఉండవచ్చు, కానీ ఆ ఉదాహరణ సమయముతో పాటు వాడిపోతుంది. బలమైన, నమ్మకమైన క్రైస్తవులుగా ఎలా ఉండవలెనో థెస్సలొనీక సహోదరులు ఉదాహరించారు. ఆ విధమైన ఉదాహరణ పరీక్ష మరియు కలవర సమయాలలో అన్ని ఉదాహరణల కంటే పైన నిలుస్తుంది. ఇతరులకు మాదిరిగా థెస్సలొనీక యులు ఎలా పనిచేసారో మనము పరిశోధించుదాము.

*అనుకరించుటలో వారు మాదిరిగా ఉన్నారు.* ఎవరిని అనుసరించాలో వారు ఎరిగియున్నారు - యేసు మరియు పౌలు. కష్ట సమయాలలో వారు క్రీస్తు మరియు పౌలు వలెనున్నారు. ఒకడు మాదిరిగా ఉండుట కంటే ముందుగా, వాడు అనుకరించేవానిగా ఉండాలి. "ప్రతీవాడు అసలైన వానిలాగే జన్మించెను కానీ నకలు చేసినవానిగా చనిపోతాడు" అని ఒకరు చెప్పెను. థెస్సలొనీకయులు యేసు మరియు పౌలు యొక్క నకలులైరి.

*ఓర్పులో వారు మాదిరిగా ఉన్నారు.* కష్ట కాలము వచ్చినప్పుడు వారు ఊరకుండలేదు. దేవుని యొక్క వాక్యము వారి హృదయములలో లోతుగా లిఖించబడెను, మరియు పీడన అను గాలులు వీచినప్పుడు వారి యొక్క నిబద్ధత

వాడిపోలేదు.

*వారు ఆనందమునకు ఉదాహరణలు.* తుఫానులు అదేవిధముగా అనుకూల వాతావరణములో ఆత్మ యొక్క సందేశము నుండి వచ్చు సంతోషమును వారు ప్రతిబింబించారు. ఈ విధమైన ఆనందం అత్యంత ఆధ్యాత్మికమైన వారి నుండి వృద్ధి చెందిన పాపి వరకు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది.

*వారు విశ్వాసము యొక్క ఉదాహరణలు.* వారి విశ్వాసము వారి మీద కాదు లేదా వారి అనుకూలమైన ఆలోచనల మీద కాదు, కానీ దేవుని మీద. వారు దేవుని నమ్మిరి! ఇతరులకు సహాయము చేయుటకు థెస్సలొనీకయులు మనకు సహాయము చేసిరి. మనము ఇతరులకు చేయలిగే ఉత్తమమైన కార్యము వారిని మన ఉదాహరణలతో నడిపించడమే - యేసుని అనుకరించుటతో, శ్రమలలో నమ్మకత్వము, నిరంతర ఆనందము, మరియు దేవునిలో విశ్వాసము కలిగియుండుట. EC

## అనుసరించుటకు ఉదాహరణలు (1:6-10)

అనుకరణ అనునది ప్రజలలో ఒక బలమైన ప్రవృత్తి. పిల్లలు ఇతర పిల్లలను మరియు మధ్య వయస్కులను అనుకరిస్తారు. మధ్య వయస్కులు సహితం ఇతరుల యొక్క మంచి మరియు చెడు ఉదాహరణలను అనుకరిస్తారు. క్రీడాకారులు, వ్యాపారస్తులు, మరియు నిపుణులు వారి యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకు మరియు వారి వృత్తులలో మరియు సాధనలలో పురోగతి కొరకు ఇతరుల యొక్క చర్యలను అనుకరిస్తారు. మనము ఇతరుల విజయాలను అనుకరించుటకు ప్రయత్నిస్తాము మరియు వారు పరాజయం పాలైన దగ్గర విజయం సాధించేందుకు ప్రయత్నిస్తాము.

1వ అధ్యాయము యొక్క చివరి భాగము అనుకరణను గూర్చి చెప్పుటకు చాలా ఉంది. మొదటి థెస్సలొనీకయులకు 1:6-10 వారు సువార్తకు స్పందించినప్పుడు థెస్సలొనీకయులు చేసిన గొప్ప ప్రారంభములను గూర్చి వివరిస్తుంది. వారి చర్యలు ప్రభువు యొక్క జీవితముల యొక్క మరియు ఆయన శిష్యుల అనుకరణలు మరియు అవి ఇతర క్రైస్తవులు అనుకరించుటకు ఆదర్శప్రాయమైనవి. ఇతర సహోదర జీవితాల యొక్క జ్ఞానము ఈ క్రొత్త క్రైస్తవుల అనుభవాలలో ఒక భాగము, మరియు ఇది యేసు యొక్క రాకడ కోసం సిద్ధపడుటలో వారికి సహాయపడును.

మనము ఎవరిని అనుకరించాలి, మరియు మనము దీనిని ఎలా చేయగలము? ఎవరి కొరకు మనము మాదిరిగా ఉండాలి?

*క్రైస్తవ ఉదాహరణలు అనుకరించవలెను* (1:6). “క్రైస్తవ్యం అనునది బోధించుట కంటే అనుసరించుటకు మంచిది” అనునది సాధారణ నానుడి - దాని అర్థము కేవలము పాఠాలు వినుట కంటే ఒక వ్యక్తి జీవితములో చేసినది చూచుట ద్వారా దేవుని యొక్క చిత్తమును నేర్చుకొనుట సులభము. క్రైస్తవ్యము అనునది పట్టుకొనుట కంటే బోధించుట మంచిది” అనునది ఇంకొక నానుడి, దేవుని సంపూర్ణమైన

వాక్యమును తెలుసుకొనుటలోని ప్రయోజనమును మరియు ప్రతీ క్రైస్తవుడు అసంపూర్ణముగా ప్రవర్తించును అనుదానికి నిశ్చయతను గూర్చి ఇది వక్కాణిస్తుంది, మరియు అందువలన, ఇది అసంపూర్ణమైన ప్రతిరూపము.

దానిని బోధించుట మరియు చూచుట అను రెండిటి ద్వారా క్రైస్తవ్యమును మంచిగా నేర్చుకొనవచ్చని బైబిలు సత్యము. దేవుని యొక్క చిత్తమును గూర్చి మనము బోధింపవలెను, కానీ ఇతరుల జీవితాలలో కూడా మనము క్రైస్తవ్యమును చూడవలెను. యేసులో సంపూర్ణ జీవితము యొక్క ఉదాహరణను దేవుడు మనకిచ్చెను. థెస్సలొనీకయులకు సువార్త బోధింపబడినప్పుడు, వారు యేసు వలె పని చెయ్యాలని మరియు దేవుని యొక్క చిత్తమును చేయవలెనని ఇష్టపడిరి. వారి బోధకుల యొక్క ప్రవర్తనను కూడా వారు అనుకరించిరి (1:6). ఇతరులను మన క్రియల ద్వారా దారి తొలిగిస్తే ఎటువంటి నష్టం కలుగుతుందో దానిని బోధకులందరికీ సూక్ష్మముగా తెలిసేటట్లు ఇది చేస్తుంది. అదే సమయములో, వారు దేవుని వాక్యమును క్రియల్లో పెట్టుటకు ప్రయత్నిస్తుండగా, దానిని నకలు చేయుటకు భక్తిగల జీవితాల యొక్క శక్తి ఇతరులకు ఒక ఉదాహరణని మనము తెలుసుకొనవలెను.

చాలామంది క్రైస్తవులకు “ఎక్కువ దు:ఖం” అనునది దూరంగానున్న ఆలోచన మాత్రమే కాగా, వారు సువార్తకు విధేయులైన దినము నుండి థెస్సలొనీకయులకు మాత్రం అది భారమైనది. పురాతన ప్రపంచములోని చాలా దేశాలలో కొన్ని వందల కుటుంబములు మాత్రమే ఉండేవి. అలాంటి చిన్న సంఘాలలో సువార్తను ప్రకటించినప్పుడు, వారి దృఢ విశ్వాసములను ఎవరు మార్చారో అందరికీ తెలుస్తుంది. ప్రతిదిన కుటుంబ పూజలు, గుడి ఆరాధన, క్రమము తప్పని పండుగలు, మరియు సంవత్సరిక తీర్థయాత్రలు - అబద్ధపు దేవుళ్ల గుర్తుగా ఇవన్నీ చేస్తారు - క్రైస్తవుల జీవితాలలో వీటన్నిటికీ ఎప్పటికీ భాగముండదు. అతని ఇంట్లో విగ్రహములు ఉండవు; దేవాలయపు బలులలో అతను పంచుకొనడు; మతపరమైన ఊరేగింపులను అతడు కోల్పోవును. అది ప్రక్కవారికి తెలుస్తుంది మరియు దానిని వారు ఇష్టపడరు. దుర్భాషలాడుట, బహిష్కరించుట, కొట్టుట అనునవి క్రైస్తవునిగా వుండుటలో ఇవన్నీ భాగములు.

ఈ పరిస్థితులలో ఉన్నప్పటికీ, థెస్సలొనీక క్రైస్తవులు ఆనందముతో నిండుకొనియున్నారు. దీనిని అవగాహనా చేసుకొనుటకు మనకు చాలా కష్టము! అలాటి వైఖరిని వారు ఎలా అభివృద్ధిపరచుకొన్నారు? గాయము, పక్షపాతము, మరియు ఒంటరితనము అను భావాలు కలిగిన - మానవ ఆత్మ - ఈ క్రైస్తవులను దేవుని ప్రేమ మరియు స్నేహము, దేవుని సమాధానము మరియు కాపుదల, దేవుని నిబంధన మరియు గమ్యముతో మరలా నిశ్చయమును ఇచ్చి, పరిశుద్ధాత్మకు తావు నిచ్చినది. ఈ ఆశీర్వాదములలో వారు నివసించినప్పుడు, వారు సంతోషింపగలరు. ఈ పద్ధతిలో వారు పౌలును చూచెను, ఎందుకనగా “నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొనియున్నాను” అని తనను తాను కనుగొనెను (ఫిలిప్పీ.

4:11).

వారు ఇప్పుడు విగ్రహారాధనను కోల్పోయినారు. వారి బంధువులతో మరియు ప్రక్కవారితో ఉన్న మతపరమైన సహవాసమును కోల్పోయినారు. వారి ఆ ఏర్పాటును చేసుకొన్నారు. దేవుని మరియు భక్తిగలిగిన ప్రజలను అనుకరించుట ద్వారా వారి జీవితములో మంచి త్రోవను ఎన్నుకొన్నాము, అని వారు చూడగలుగుతున్నారు. మనము ఆ వ్యత్యాసమును చూడగలమా? సరైన ఎంపికను మనము చేయగలమా? ఇది జీవితము యొక్క మంచి మార్గమని తెలుసుకొని, ప్రభువు ఉదాహరణను మనము అనుసరించగలమా?

*అనుకరించుటకు ఇతరులకు మాదిరిగా ఉండుట* (1:7, 8). దేవుని మార్గమును ఎన్నుకొనుట అనునది మనకు మంచిది, మనము ఈ ఏర్పాటును చేసుకొన్నప్పుడు, అది ఇతరులకు కూడా మంచిదే. అతడు ఏ విధముగా ఉన్నాడో తెలుసుకొనుటకు ఇతరులకు సహాయము చేయుటకు దేవుడు తన ప్రజలను ఎప్పుడు ఉపయోగించుకొనును.

థెస్సలొనీకయలోని క్రైస్తవులు గూర్చి మాత్రమే కాక, మాసిదోనియాలో బెరయ మరియు ఫిలిప్పీ, అకయలో ఏథెన్సు మరియు కొరింథీలో ఉన్న క్రైస్తవులను గూర్చి కూడా అపొస్తలుల కార్యములు చెప్తుంది. అనేక సంఘములలో అనేక క్రైస్తవులు, ఈ సహోదరులతో కలిపి, కష్ట పరిస్థితులలో సువార్తకు సంతోషముతో ప్రతిస్పందించిన థెస్సలొనీకయులను గూర్చి విన్నారు, మరియు ఈ మాదిరిని అనుకరించుటకు వారు ప్రోత్సహింపబడినారు. కష్ట సమయములలో అది వారికీ సహాయమైనది. స్పష్టముగా, ఇతర సంఘములను గూర్చిన వార్త క్రైస్తవ వాతావరణములో ఒక భాగమైనది అది సమూహములు పరిపక్వత చెందుటకు సహాయపడినది.

స్థానిక సంఘములో ఏమి జరుగుతుందో అది ఇతరుల వ్యాపారము కాదు అని మనము అప్పుడప్పుడు అనుకొంటుంటాం. స్థానిక సంఘముల మధ్య సంబంధమును గూర్చి దేవుని కోరిక వ్యత్యాసమైనది. స్వాతంత్ర్యము మరియు ఒంటరితనము కొరకు - దేవుని యొక్క ప్రణాళిక క్రింద దాని సొంత వ్యవహారములను నడుపుకొనవలసిన అవసరము స్థానిక సంఘమునదే - అని కొన్నిసార్లు మనము పొరపాటైన స్వయంప్రతిపత్తిని కలిగియుంటాము. మన వార్తను పంచుకొనుట అనునది బైబిలు ఉదాహరణ. ప్రపంచములో వేరొక వైపున, ఆస్ట్రేలియాలో, ఉన్న ప్రజలకు కూడా సుమారు రెండువేల సంవత్సరములకు ముందు థెస్సలొనీకయలో ఈ క్రొత్త సంఘములో ఏమి జరిగినదో తెలుసు!

అధికారులు వారిని హింసించెనని మరియు ప్రక్కవారు వారిని ఎగతాళి చేసెనని మనము పరిగణలో ఉంచుకుంటే, మనము ఎదుర్కొనే కష్టములను వ్యవహరించుటకు ఇది సహాయపడుతుంది. ఉద్యోగములు పొందుకొనుటకు, ఆహారము మరియు ఇతర అవసరతలను కొనుక్కొనుటకు, మరియు వారి ప్రక్కన ఉండువారిలో స్నేహితులను చేసుకొనుటకు థెస్సలొనీక క్రైస్తవులకు కష్టమైయుండియుండవచ్చు.

ఆదిమ క్రైస్తవులవలె అదే విధమైన ఇబ్బందులు కలిగి యున్ననూ లేదా లేకపోయినను, మన ఆత్మీయ సంక్షేమానికి మరియు పురోగతికి బెదిరింపులు అనునవి మనకు చాలా వాస్తవమైనవి. వ్యతిరేకతల మధ్యలో ఇతరులు నమ్మకముగా ఉన్నారని తెలుసుకొనుట అనునది నిశ్చయత కలిగిన ఆత్మతో పట్టుదలతో ఉండుటకు మనకు సహాయపడుతుంది.

తమ క్రైస్తవ్యమును కష్ట పరిస్థితులలో కూడా ఆచరించుటకు సభ్యులు ఇష్టపడితే చిన్న స్థానిక సంఘాలు పట్టణములో, రాష్ట్రములో, దేశములో, మరియు ఖండములో ప్రోత్సహించు ఉదాహరణగా ఉండవచ్చు. పెద్ద స్థానిక సంఘాలు మాత్రమే మనకు మాదిరిగా ఉండాలని కొన్నిసార్లు మనము అనుకొంటాము, కానీ ఒక చిన్న స్థానిక సంఘములో ఒక ఆసక్తి కలిగిన ఆత్మ చుట్టూ ఉన్న పెద్ద సంఘములకు ఉదాహరణను ఇచ్చుటకు సహాయపడగలదు అని ఈ క్రొత్త క్రైస్తవుల యొక్క ప్రభావము మనకు గుర్తు చేస్తుంది.

*ఇతరులు మాదిరిగా ఉండుటకు నడిపించు* (1:7, 8). థెస్సలొనీకయలో సువార్త వ్యాప్తి చెందడంతో, బోధకులు తమ పనిని కోల్పోయినట్టు తమకు తామే కనుగొన్నారు! విద్యార్థులు తీసుకున్నారు. వారి పాఠములను బాగా నేర్చుకొని, క్రొత్త క్రైస్తవులు సువార్తను గూర్చి ప్రతి ఒక్కరికీ చెప్పుచున్నారు. కేవలము ఆ ప్రాంతములోనే కాదు, కానీ ప్రపంచమంతా, సువార్తను గూర్చి మరియు దానినుండి ఎలా లాభము పొందుకోవాలో వింటున్నారు, చాలా ఉత్సాహముగా థెస్సలొనీకయలో ఏమి జరుగుతున్నదో ప్రజలు చెప్పిరి. ఏమి జరిగిందో వినుటకు పౌలు, సిల్వాను, మరియు తిమోతి ప్రజలను సేకరించ ప్రయత్నించుటకు చుట్టూ వెళ్లనక్కరలేదు. సందేశము మరియు ఫలితాలు బోధకుల కంటే వేగముగా ప్రయాణము చేసినవి.

నిజమైన విశ్వాసము ఒక మంచి పద్ధతిలో ప్రజల జీవితాలను మారుస్తుంది. ఫలితాన్ని చూస్తున్న ఇతరులు కారణము తెలుసుకోవాలనుకొందురు మరియు దానిని అందించెదరు! చెడు వార్త త్వరగా ప్రయాణిస్తుంది ఎందుకంటే అది దిగ్భ్రాంతిగా మరియు అసాధారణమైనదిగా ఉంటుంది. నిజమైన క్రైస్తవ్యం అంతే ఆశ్చర్యకరమైనది మరియు అసాధారణమైనది, కాని మోసం, సంశయవాదం మరియు అభద్రతాభావం ఉన్న ఈ ప్రపంచంలో ఇది ఆకర్షణీయమైనది మరియు మిక్కిలి అవసరమైనది. ఒక సభలో ఒక వ్యక్తి క్రమం తప్పకుండా సంఘమంతటికీ శుభవార్త వినుటకు సహాయపడగలడు. ఒక వ్యక్తి స్థానిక సంఘము యొక్క వార్తలను అనేకులకు పంపగలడు. దేవుడు తన ప్రజలు సంఘమును గూర్చి అనుకూలముగా మాట్లాడటం వినడానికి ఇష్టపడతాడు. అది ఆయనకు గౌరవప్రదం మరియు ఆత్మలకు సహాయము. వారు ఇతర ప్రజలలో చూచు మరియు విను మంచిని అనుసరించుటకు క్రైస్తవులను ప్రోత్సహించటకు మనము శుభవార్తను విస్తరించెదము.

*ఒక మాదిరి చూపుటకు ఏర్పరచబడెను* (1:9, 10). ఎంపిక చేసుకొనుట అనునది అనుకరణలో మొదటి అడుగు. అనేక దేవతలను నమ్మే ప్రజలతో, ఏథెన్సు యొక్క

ప్రజలకు తెలియని ఒక నిజమైన దేవుని గూర్చి పౌలు మాట్లాడెను (అపొ. 17:22-31). ఇది ఒక సర్వశక్తి గల, మహోన్నతమైన జ్ఞానము గల మరియు అధిక ప్రేమ గల దేవుడని అతడు చెప్పెను. అతనితో సరిపోలుటకు, ఏ ఇతర దేవుడైనను తక్కువే. అన్నిటిలో గొప్ప ఆశ్చర్యము దేవుని యొక్క ఘనత కాదు, కానీ తన సామీప్యము, ఎందుకంటే ఆయన "మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" (వ. 27). దేవుడు ఒక తండ్రి వంటివాడు అతని పిల్లలు అన్నిచోట్లా ఉండే ప్రజలు మరియు ఇప్పటికే అనేకవిధాలుగా ఆయనవలె ఉన్నవారు. థెస్సలొనీకయులు విగ్రహారాధనకు మరియు నిజమైన దేవునికి మధ్య వ్యత్యాసమును చూడగలిగారు.

వారి యొక్క అనేక - దేవుళ్ల ఆచార వ్యవహారాలలో ఉన్నప్పటికీ, థెస్సలొనీక వారు వ్యత్యాసమును చూచి మరియు తక్కువ వాటిని వదులుటకు మరియు ఎక్కువవానిని సంతోషించుటకు ఆతురత కలిగియుండిరి (1:9, 10). స్నేహపూర్వక తండ్రి తన సొంత పిల్లలతో వ్యవహరించు ఒక దేవుని కొరకు ధూర్తమైన, స్వయం - కోరుకొనే గ్రీకు దేవగణమైన పెద్ద దండును విడిచిపెట్టుటకు తీర్మానించుకొనిరి. వారు వికల్పములను గూర్చి అలోచించి మరియు తీర్మానించుకొనిరి. ఒక్కదానిని హత్తుకొనుటకు వారి చాలా విడిచిపెట్టిరి. ఇది వారియొక్క సొంత ఎంపిక మరియు దేవుళ్ల నుండి ఆరోపితమైన శాసనము కాదు.

మనము నేర్చుకొనుటకు ఇది ఒక ముఖ్యమైన పాఠము. ఇతర మానవులందరి కంటే దేవుడు ఉన్నతాధికారి. ఇతర జ్ఞానమంతటి కంటే దేవుని వాక్యము ఉన్నతమైనది. ఇతర ప్రతీ జీవన శైలుల కంటే దేవుని మార్గము ఉన్నతమైనది. ఏదేమైనా, తనను అనుసరించుటకు అతడు మనలను బలవంతము చేయడు. క్రైస్తవుడగుట మరియు దేవుని మార్గములో అంటిపెట్టుకొని యుండుట అనునది ఎంపిక ద్వారా చేయబడేది. ఏ బలవంతము లేదు - దేవుడు మనలను దత్తత తీసుకొనుటకు ఆయనకు అవకాశం ఇచ్చుటకు మనం నిర్ణయించుకొంటే కేవలం ఆశీర్వాదము యొక్క ప్రయోజనము మాత్రమే ఉంటుంది. తన వాక్యమును అనుసరిస్తూ మరియు తన మార్గములో జీవిస్తూ దేవుని కొరకు ఒక ఎంపికను చేయవలెను!

దేవుని మరియు తన అనుచరులను అనుసరించుటకు మనము ఎంపిక చేసుకొనినట్లైతే, తనను మన నాయకునిగా చేసుకొనుటకు కొన్ని కారణములు, కొన్ని ప్రేరణలు మనము కలిగియుండాలి. యేసు యొక్క పునరుత్థానము మరియు వాగ్దానము చేయబడిన తన రాకడ అనునవి ముందు అన్యమతస్థులు స్పందించిన సువార్త సందేశములోని నాటకీయ భాగములు. ఒక సత్య దేవుని కుమారుని ఎదుర్కొనుటకు సిద్ధపడుట అనునది ఈ క్రైస్తవులను గొప్ప ఊహాగానాలతో నింపివేసినది. దేవుని ముఖాముఖిగా ఎదుర్కొనుటకు సిద్ధము కాకుండా వస్తున్న నష్టము నుండి తన ప్రజలను విడిపించుటకు తన జీవితమును ఇచ్చినది యేసు ఒక్కడే. యేసుని ఎదుర్కొనుట అనునది సంతోషము మరియు కృతజ్ఞత యొక్క

అనుభవముగా ఉంటుంది; వారిని గూర్చి - మరియు మనలను గూర్చి - ఎక్కువగా ఆలోచించి సిలువలో మరణించుటకు ఇష్టపడిన ఒకని ఎదుర్కొనుటకు అది ఒక అవకాశము. తన ప్రక్కన ఉండుటకు, థెస్సలొనీకయులు దేవుని వలె ఉండుటకు ఇష్టపడెను; కానీ దేవునితో, ఆయన ప్రక్కనే ఉండుటకు కూడా వారు నమ్మకము కలిగియున్నారు!

*ముగింపు.* క్రైస్తవ జీవితము జీవించుటకు మనము ఉదాహరణలు కలిగియుండాలని దేవుడు ఉద్దేశించెను. ఈ పనిని యేసు యొక్క జీవితముతో ఆయన మొదలుపెట్టెను. సువార్తను వ్యాపింపజేసిన అపొస్తలుల జీవితాలలోనికి ఆయన తీసుకొని వెళ్లెను. క్రైస్తవ బోధకులకు మరియు ఇతర అనుచరులకు వారిలో ప్రతీవారు ఒక మాదిరిని ఇచ్చారు. థెస్సలొనీక సంఘము వారి ఉదాహరణను అనుసరించి దానిని ముందు తరముల వారికి అందించింది. ఈ పద్ధతిని అనుసరించుటకు మనము ఇష్టపడుతున్నామా? TP

## మంచి మాదిరి యొక్క శక్తి (1:7-10)

దేవుని యొక్క వాక్యమునకు లోబడుటను గూర్చి థెస్సలొనీకయులు మంచి ఉదాహరణలుగా నిలిచారు. "మాదిరి" అనుదానికి పౌలు ఉపయోగించిన గ్రీకు పదము "రకము," "పద్ధతి," లేదా "నమూనా" అని అర్థమునిచ్చు *tupos.*[11] పౌలు నమూనాగా వివరించినది ఈ సంఘమును మాత్రమే.

వారి *మంచి మాదిరి ప్రభావవంతముగా ఉండెను.* "మీ యొద్దనుండి ప్రభువు వాక్యము మ్రోగెను," అని పౌలు చెప్పెను (7, 8వ వచనములు). అసలైన భాష ప్రతిధ్వనించు లేదా ప్రతిధ్వనించే చిహ్నమును సూచిస్తుంది. థెస్సలొనీకయులు ఒక శబ్ద సాధనములుగా మారిరి, వారి విశ్వాసమును గూర్చిన వార్త మాసిదోనియ నుండి (గ్రీసు యొక్క తూర్పు భాగము) అకయకు (గ్రీసు యొక్క దక్షిణ భాగముకు) వినబడెను. వారి యొక్క మంచి మాదిరి ద్వీపకల్పమంతా తెలుపబడెను.

9వ వచనములో, థెస్సలొనీకయుల మంచి పనులను గూర్చి, వారు ఏ విధముగా విగ్రహారాధన నుండి వెనుకకు మళ్ళి "జీవము గలిగిన మరియు నిజమైన దేవుని సేవించా[రో]" ఈ ఇతర ప్రాంతముల ప్రజలు "నివేదిం[చారు]." థెస్సలొనీకయులకు తెలియకుండానే, వందల మరియు ఒకవేళ వేలమంది మీద ప్రభావితము చేస్తూ, వారి మాదిరి చాలా దూరమువరకు మారుమ్రోగినది.

మన మంచి *మాదిరి అనునది సమర్థవంతమైనది.* తమ హృదయములను దేవుని సేవించుటకు సమర్పించుకొనిన మనకు తెలిసిన ప్రత్యేక ప్రజలను గూర్చి మనము ఆలోచింపవచ్చు. కొందరు ప్రసంగీకులు, కొందరు సువార్తికులు, కొందరు కొన్ని సంవత్సరాలుగా విపరీతముగా ప్రభావితము చేసిన బోధకులు, సానుకూల మాదిరిగా ఉన్న ఇటువంటి ప్రజలను మనము గుర్తించాలి. పౌలు థెస్సలొనీక స్థానిక సంఘమును ప్రేమించెను మరియు వారిని తగినంతగా మెచ్చుకొనెను. దేవుని

వాక్యమునకు విధేయులై ఎలా దేవుని సేవించాలో అనుదానికి మన ముందు మంచి మాదిరిని ఉంచినప్పుడు మన సహోదరీ సహోదరులను మనము కూడా ప్రేమించాలి, గౌరవించాలి, మరియు మెచ్చుకోవాలి. EE

## మార్పును గూర్చి సంక్షిప్తంగా (1:9, 10)

పౌలు చర్చను థెస్సలొనీకయుల యొక్క మార్పు వైపునకు త్రిప్పెను. ఈ సంఘమును స్థాపించిన వారిలో ఎక్కువ శాతము అన్యులైయుండవచ్చు.

వారు దేవుని యొద్దకు వచ్చుట అను వివరణను రెండు చిన్న వచనములలో ఇయ్యబడినది. ఒక చిన్న మొత్తము యొక్క స్థలములో అటువంటి పెద్ద మార్పును ఎలా తెలుపవచ్చు అనునది ఆశ్చర్యముగా ఉన్నది.

వారి మార్పునకు ఉన్న దశలు ఏమిటి?

*పాపము నుండి.* మంచి వార్తని పొందుకొనుటకు మనము చెడు వార్తగుండా వెళ్లాలి. మనము దేవుని యొద్దకు వెళ్లుటకు ముందు, మనము ఎలా ఉన్నామో మరియు మనము ఎక్కడ ఉన్నామో అనునది విడిచిపెట్టాలి. రక్షణ కొరకు ఉన్న కఠినమైన దశ ఏమనగా పశ్చాత్తాపము. వారి మార్పునకు ముందు థెస్సలొనీకయులు విగ్రహాలను ఆరాధించేవారు. వారి సైద్ధాంతికవిగ్రహారాధన నుండి దేవుని వైపుకు మళ్లారు.

సుమారు ముప్పై మంది పురుషులు మరియు బాలుర హత్య కేసులో Jeffrey Dahmer నిందించబడి, పరిశోధించబడి మరియు దోషిగా తీర్చబడెను. శిక్షించబడిన తరువాత, అతడు కారాగారములో తన సమయమును ప్రారంభించెను. ఒక వ్యక్తికి సువార్త అవసరమైతే, తప్పనిసరిగా Dahmer చేయునని Mary Mott భావించినది. అతడు బైబిలు సుదూర కోర్సు ఏమైనా తీసుకొనునేమో చూచుటకు ఆమె వ్రాసింది. దేవుని వాక్యమును చదువుకొనుటకు అతడు ఆమె యొక్క ఆహ్వానమును అంగీకరించెను, ఆమె అతనికి ఆ కోర్సును పంపినది. దేవుని చిత్తమును గూర్చిన గ్రహింపు పెరిగినది, మరియు అతడు బాప్తిస్మము పొందవలెనని కోరాడు. తన పాత పాప మార్గముల నుండి తొలగి దేవుని పని చేయుటకు జీవితమును త్రిప్పినప్పుడు, కారాగారము వద్దనున్న ఒక విధమైన కొలనులో క్రీస్తులోకి అతడు బాప్తిస్మము పొందెను. సువార్త అనునది అందరికి సంబంధించినది - చెడ్డవారికి, మంచివారికి, మరియు మధ్యలో ఎవరికైనా!

*దేవుని యొద్దకు:* "దేవుని వైపునకు తిరుగుట" అను భావన ఒక సత్య దేవుడు అని ఆయనను గుర్తించిన తరువాత, దేవుని వాక్యమును అంగీకరించుటను కలిగియుంటుంది. అబద్ధములు మరియు అవాస్తవాలైన, అన్యమత దేవుళ్లకు విరుద్ధముగా, దేవుడు నివసిస్తున్నాడని మరియు నిజమైనవాడని పౌలు చెప్పెను. వారు చనిపోయారు ఎందుకనగా విగ్రహాలు తప్పు కాబట్టి (నిజము లేకుండా), అలాగే ఆయన నిససిస్తున్నందున దేవుడు నిజమైనవాడు.

*వేచియుండుట:* క్రైస్తవ జీవితములో ఒక ప్రధాన ఆశ ఏమనగా క్రీస్తు రాకడను గూర్చిన నమ్మకము. రెండవ రాకడను గూర్చి ఆసక్తి కలిగి నమ్మకముతో థెస్సలొనీకయులు జీవిస్తున్నారు.

"వేచియుండుట" అనుదానికి గ్రీకు పదము సాధారణ పదముల యొక్క మిశ్రమము, దానికి ముందు ఆ ఆలోచనను పెంచే విభక్త్యర్థకమైన అవ్యయము వస్తుంది, కానీ అది ఒక్కటిగా ఉన్నప్పుడు "పైన" అని కూడా అర్థమిస్తుంది. ఈలాగు దాని అర్థమును మనము అనుకొనవచ్చు: వారి యొక్క ప్రభువును గూర్చి వారు "వేచియున్నారు." వారు ఆశ కలిగిన స్ఫూర్తిని, విజయవంతమైన నిరీక్షణను, స్థిరమైన ఓర్పును కలిగియున్నారు. వారు కార్యక్రమము కొరకు కాదు, ఒక వ్యక్తి కొరకు వేచియున్నారు.

వారు క్రైస్తవులైనప్పుడు అన్యులు గొప్ప మార్పును అనుభవించారని మనము జ్ఞాపకముంచుకొనవలెను. జీవము లేని దేవుళ్లను సేవించుట నుండి నిజమైన దేవుని నమ్మకముగా సేవించు జీవితాలను మార్చుకొనుటను పూర్తి చేసిరి. వారి రోజులలో విగ్రహారాధన ప్రబలముగా ఉన్నది. అందరు దానిని చేస్తున్నారు. సత్య దేవుని ఆరాధికులు చాలా తక్కువ. అయినను థెస్సలొనీకయులు ఎంత వెలైనప్పటికీ సత్యమును నేర్చుకొనిరి, దానిని అంగీకరించిరి, మరియు దానిలో సంతోషించిరి. EC

## విగ్రహముల నుండి జీవము గల దేవుని వైపునకు (1:9, 10)

యేసే క్రీస్తని వివరిస్తూ మరియు సాక్ష్యము తెలియజేస్తూ, మూడు విశ్రాంతి దినములను గూర్చి థెస్సలొనీకయలోని సమాజ మందిరములో పౌలు యొక్క వివరణను గూర్చి అపొస్తలుల కార్యాలు 17:1-9 వివరిస్తుంది. భక్తి కలిగిన గ్రీకులు మరియు ప్రముఖ మహిళలు అనేకమంది ఆ సందేశమును సంతోషముతో స్వీకరించిరి, కానీ యూదా నాయకులు, అసూయతో నిండుకొని పౌలునకు వ్యతిరేకముగా అల్లరిమూకను కదిలించిరి. వారు యాసోను యొక్క ఇంటిని దాడి చేసి మరియు ఈ ప్రసిద్ధ ప్రకటనను చేసిరి: "భూలోకమును తలక్రిందుచేసిన వీరు ఇక్కడికి కూడా వచ్చి యున్నారు" (అపొ. 17:6). దీనికి ఫలితముగా, పౌలు థెస్సలొనీక నుండి బయటకు వెళ్లగొట్టబడెను, కానీ అతడు సంఘమును స్థాపించుటలో విజయవంతమవ్వక ముందు కాదు.

తరువాత, థెస్సలొనీక సంఘము నుండి మంచి నివేదికను పొందుకొనిన తరువాత, అతడు వారికీ ఈ పత్రికను వ్రాసెను. తిమోతి, మాసిదోనియ నుండి వచ్చినవాడై, కొరింథులో స్పష్టముగా పౌలుతో కలిసి థెస్సలొనీకయలోని పరిస్థితిని గూర్చి అతని యొద్దకు ఒక శుభ వార్తను తెచ్చెను. వారి యొక్క మార్పును మరియు క్రీస్తులో ఎదుగుదలను గూర్చి సంతోషిస్తూ పౌలు ఈ లేఖను మొదలుపెట్టెను.

*"విగ్రహముల నుండి దేవుని వైపునకు తిరిగిరి."* 9వ వచనము మొదటి భాగములో ". . . మీరు విగ్రహములను విడిచిపెట్టి" అని పౌలు చెప్పెను. థెస్సలొనీక

అనునది పురాతన లోకంలో విగ్రహారాదనకు సంబంధించిన ప్రదేశము. ఇది ఇప్పటికి నిలిచి ఉంది మరియు ఇప్పుడు సలోనిక అని గ్రీకుల చేత పిలువబడుచున్నది. పాక్షికముగా సముద్ర తీరాన ఉన్నది గనుక, అది ఇప్పటికీ వృద్ధి చెందుతున్న పట్టణము. మొదటి శతాబ్దములో, గొప్ప రోమా తూర్పు - పడమర రహదారులలో ఒకటి, యెగ్నేషియ మార్గము, థెస్సలొనీక ద్వారా వచ్చినవి.

ఒక స్పష్టమైన రోజున థెస్సలొనీక నుండి ఒకరు ఒలింపస్ పర్వతమును చూడవచ్చు, అది గ్రీకు దేవతల యొక్క నివాసము అని అనుకొనవచ్చు. ఒలింపస్ పర్వతము దగ్గరలో నివసించు ప్రజలు గ్రీకు దేవతల యొక్క ఆరాధికులని మనం అనుకొనవచ్చు. ప్రసంగమును విని మరియు సువార్తను అంగీకరించిన ప్రజలు, ఆ సమయమునకు ముందు, గ్రీకు దేవతలను ఆరాధించేవారు అని 9వ వచనము స్పష్టముగా చెప్పుచున్నది.

"మీరు విగ్రహముల నుండి దేవుని వైపునకు తిరిగితిరి" అని పౌలు వారితో చెప్పెను. "తిరిగిరి" అను పదము అపొస్తలుల కార్యాలు 3:19 (KJV) లోని తెలుపబడిన "మారుమనస్సు" అను మూల పదము నుండి వెలువడినది. ఈ ప్రజలు మార్చబడిరి. మార్చబడుట అంటే ఏమిటి? అది తిరుగుట. కీలకమైన అంశము మరియు మార్పు చెందుట యొక్క కేంద్రము తిరుగుట.

"తిరుగుట" అను ఈ పదమునకు అనువాదము చేయబడిన అది "మరుమనస్సు" అను పదము కాదు. "మారుమనస్సు" అనునది *metanoia* నుండి వచ్చినది దాని అర్థము మనస్సును మార్చుట. "మారుమనస్సు అనగా 'మీకు మీరే క్రొత్త మనస్సును పొందుకొనుట'" అని గతించిన Charles Robertson చెప్పేవాడు. అదే పదాలు కాదు, కానీ దాని అర్థమును దగ్గరగా పోలియుంటుంది. అపొస్తలుల కార్యాలు 3:19లో ఉన్నదానివలె, తరచూ వాటిని ఒకే పదములో కలిపి ఉపయోగించబడినవి. "మీరు మార్చబడితిరి. మీకు ముఖము మారినది. మీకు మీరే క్రొత్త మనస్సును పొందుకున్నారు, మరియు మీ జీవితం మార్చబడినది" అని పౌలు చెప్పెను.

*"జీవముకలిగిన మరియు సత్యవంతుడగు దేవుని సేవించుటకు తిరిగిరి."* "జీవము గలిగిన మరియు సత్యవంతుడగు దేవుని సేవించుటకు" వారు విగ్రహములనుండి తిరిగితిరని పౌలు ముందుకు చెప్పెను. పౌలు ప్రసంగించిన దేవుడు "జీవము కలిగిన మరియు సత్యవంతుడగు" దేవుడు. ఒలింపస్ పర్వత దేవుళ్లు మృతమైనవారు మరియు అబద్ధమైనవారు. ద్యుపతి మరియు ఇతర దేవుళ్లు వాస్తవ్యాలు కారు.

"సేవించుటకు" వారు తిరిగిరి. మనలో కొంతమంది తిరిగిరి; కానీ, మనము నిజముగా సేవించుటకు తిరుగము. ఈ అధ్యాయములో, వెంటనే ముందుకు ఉన్న వచనాలలో, వారి యొక్క సేవను గూర్చి మనము చూస్తాము. "మీ యొద్ద నుండి ప్రభువు వాక్యము మ్రోగెను . . ." అను పదములతో పౌలు వారిని మెచ్చుకొనెను (7, 8వ వచనములు). వారి యొక్క విశ్వాసముతోకూడిన పనిని గూర్చి, ప్రేమతోకూడిన

ప్రయాసమును గూర్చి పౌలు అప్పటికే చెప్పెను. పని చేయుటకు విశ్వాసము మరియు ప్రేమ కదిలించబడే చురుకైన, దృడమయిన, శక్తివంతమైన సంఘము ఇది. "కొందరు 'ఏమి చెయ్యవద్దు' అనే పీట మీద కూర్చొని 'తక్కువ చెయ్యండి' అను కర్ర మీద తొలగిపోయి, 'నేను మహిమ మార్గములో ఉన్నాను' అని పాడతారని" ఒక ప్రసంగీకుడు చెప్పాడు. అయితే థెస్సలొనీక సంఘము యొక్క పరిస్థితి అలా కాదు.

నమ్మకట అనునది విశ్వాసము యొక్క గుండె వద్ద ఉంటుంది. ప్రభువైన యేసు క్రీస్తు నందు విధేయతతో నమ్మిక యుంచడము అని "విశ్వాసము"ను నిర్వచించబడినది. ఒకవేళ మన జీవితాలు కార్యకలాపాలతో నిండి ఉండి మనలో నమ్మిక లేకపోతే, మనము నిజముగా విశ్వాసములో ఒక ముఖ్యమైన అంశమును లేకుండా ఉన్నాము.

*"పరలోకము నుండి వచ్చు ఆయన కుమారుని కొరకు యెదురుచూచుటకు తిరిగిరి."* "యెదురు చూచుటకు తిరిగితిరి" అని కుడా పౌలు చెప్పెను. మృతులలో నుండి తిరిగి లేచిన యేసు కొరకు వేచి యుండుటకు తిరిగిరి. అది పౌలు యొక్క లక్షణము కాదా? అయితే, గుర్తుంచుకొనుడి పౌలు యేసు తిరిగి రాబోవుచున్నాడు అని చెప్పినప్పుడు, పాఠకులకు ఏవిధమైన ఆధారములు లేకుండా విడిచి "ఆయన మరలా వచ్చుచున్నాడు" అని మాత్రమే చెప్పుటలేదు. ఆయన తిరిగి వస్తున్నాడు అను రుజువును తెలిపెను. అపొస్తలులకార్యములు 17:30, 31లో, ". . . దేవుడు ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు" అని అతడు చెప్పెను. ఆధారము ఎక్కడ ఉంది? పౌలు కొనసాగిస్తూ, "మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్మకటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు." ఆ గొప్ప ప్రధానమైన సత్యము ఆయన తిరిగి వచ్చుచున్నాడు అనుటకు సంపూర్ణ నిశ్చయతగా ఉన్నది. ఆయన కాళీ సమాది ద్వారా ఆయన తిరిగి వస్తాడని రూఢిగా చెప్పాడు. కాబట్టి, క్రైస్తవ జీవితం యెదురుచూచుటలో ఒకటి, కాని నిష్క్రియాత్మకమైనది, క్రియారహిత యెదురుచూపు వంటిది కాదు. ఇది ఒక సజీవమైనది, శక్తివంతమైన యెదురుచూపు.

మనము ఆయన రాకడ కొరకు వేచియుండుటలోని సత్యము అనునది నమ్మకము కలిగిన కార్యకలాపమును మరియు సేవను చైతన్యపరచుటకు ఆత్మీయ ప్రోత్సాహము వంటిది. మనము వేచియున్నప్పుడు, మనము పని చేస్తాము; మనము ఎదుచూచునప్పుడు, మనము పరిచర్య చేస్తాము. "ఈ దినము" అయ్యుండవచ్చు అను అవగాహనతో ప్రతీ దినము ఆశావహంగా మనము నమస్కరించినప్పుడు, ఆ అవగాహన పరిచర్య చేయుటకు మనలను కదిలిస్తుంది. వారు ఆలోచించినట్టు క్రీస్తు అంత త్వరగా రాడని పౌలు థెస్సలొనీకయులకు చెప్పెను. వారు క్రీస్తు రాకడను గూర్చి వేచియున్నప్పుడు వారు చేసిన పని ఏమనగా విధిలో

పదవిని చేస్తుండవచ్చును.

*ముగింపు.* థెస్సలొనీకయులు ఎలా క్రైస్తవులైరి? "మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవముగలవాడును సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును, దేవుడు మృతులలోనుండి లేపిన యేసు, అనగా రాబోవు ఉగ్రతనుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు, పరలోకమునుండి వచ్చునని యెదురు చూచుటకును, మీరేలాగు దేవుని వైపునకు తిరిగితిరో ఆ సంగతి వారే తెలియజేయుచున్నారు (1 థెస్స. 1:9, 10). వారు విగ్రహముల నుండి తిరిగిరి. ఒక జీవముగల మరియు నిజమైన దేవుని సేవించుటకు తిరిగిరి. వారు యేసు యొక్క రాక కొరకు వేచి యుండుట వైపునకు తిరిగిరి.

యేసు క్రీస్తు ఇక్కడ గొప్ప మార్పుకలిగించాడు, ఆయన లేకుండా, మనము నిరీక్షణ లేని ముగింపును, నిరీక్షణలేని సమాధిని, నిరీక్షణలేని పునరుత్థానమును, నిరీక్షణలేని నిత్యత్వమును అనుభవిస్తాము; ఆయనతో మనము భూమి మరియు పరలోకమును రెండు ఉంటాయి. AM

---

సూచనలు

[1]Leon Morris, *The First and Second Epistles to the Thessalonians*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 47. [2]Ethelbert Stauffer, "ἀγαπάω," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 1:44-48. [3]Morris, 51. [4]A. T. Robertson, *The Epistles of Paul*, vol. 4, *Word Pictures in the New Testament* (Nashville: Broadman Press, 1931), 9. [5]J. E. Frame, *A Critical and Exegetical Commentary on the Epistles of St. Paul to the Thessalonians*, The International Critical Commentary (New York: Charles Scribner's Sons, 1912; reprint, Edinburgh: T. & T. Clark, 1988), 81. [6]Robertson, 12. [7]Ibid., 13. [8]Ibid., 14. [9]Ibid. [10]Raymond C. Kelcy, *The Letters of Paul to the Thessalonians*, The Living Word Commentary, vol. 13 (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 28.

[11]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 1019-20.